తెలుగు దినపత్రిక

RNI APTEL/1999/00110


# కబురు

KABURU TELUGU DAILY


**డబ్బింగ్ చెప్పడం అద్భుతమైన అనుభవం..**

8 లో..

**ఇదండీ..కబురు..**





సంపుటి : 23 సంచిక : 08 | శుక్రవారం డిసెంబర్ 20 2024 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల-5




## అసెంబ్లీలో మాటల యుద్ధం..

# స్పీకర్ క్షమాపణ ఎందుకు

**కబురు, హైదరాబాద్ డిసెంబర్ 19**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాడీవేడిగా సాగుతున్నాయి. సభ కార్యకలాపాలపై సభ్యులకు సరిగ్గా సమాచారం ఇవ్వట్లేదని విపక్షాలు అసహనం వ్యక్తం చేశాయి. శాసనసభ నడుపుతున్న తీరుపై విపక్షాలు ఆక్షేపించాయి. సమాచారం లేకుండా ఆర్థిక పరిస్థితిపై చర్చ పెట్టారని విమర్శించాయి. శాసనసభ నిబంధనల ప్రకారం సభ నిర్వహించాలని ఎంఐఎం పక్షనేత అక్బరుద్దీన్.. స్పీకర్ దృష్టికి తెచ్చారు. శాసనసభ నడిపే తీరు ఇది కాదని భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. సభ్యులకు సమాచారం లేకుండా ఎలా మాట్లాడతారని భాజపా పక్షనేత మహేశ్వర్‌రెడ్డి స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో విపక్ష, అధికార సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగి.. సభలో గందరగోళం నెలకొంది.విపక్ష సభ్యుల విమర్శలపై మంత్రి శ్రీధర్‌బాబు స్పందించారు. సభ నిర్వహణలో కొంత సమాచార లోపం జరిగింది... దీనికే స్పీకర్ సారీ చెబుతారా? అని మండిపడ్డారు. స్పీకర్ కార్యాలయం తీసుకునే నిర్ణయాలకు అన్ని పార్టీలు కట్టుబడి ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. విపక్షాల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నపాటి సమాచార లోపానికి క్షమాపణ చెప్పాల్సిన అవసరం లేదన్నారు."హరీశ్‌రావు, అక్బరుద్దీన్.. ఇద్దరూ సీనియర్ సభ్యులు. సమాచార లోపం జరిగిందని మేమే చెబుతున్నాం. అయినా క్షమాపణ చెప్పాలంటున్నారు. వారు ఏదైనా చెప్పాలనుకుంటే రిక్వెస్ట్ చేయాలి. అంతేకానీ హుకుం జారీ చేయొద్దు. తప్పు చేస్తే తప్పకుండా క్షమాపణ చెబుతాం. ఎంతో ముఖ్యమైన అంశంపై సభలో చర్చ కొనసాగుతుండగా.. చర్చను పక్కదారి పట్టించేందుకే ఇదంతా చేస్తున్నారు. సభ సజావుగా జరగాలని భారాస నేతలు భావించడం లేదు. ప్రభుత్వ పరంగా ఏదైనా పొరపాటు జరిగితే శాసనసభ వ్యవహారాల మంత్రిగా నేను బాధ్యత తీసుకుంటా.. జవాబుదారీగా ఉంటా. అంతేకానీ స్పీకర్ క్షమాపణ చెప్పాలంటే.. ఎలా సాధ్యం అవుతుంది" అని శ్రీధర్‌బాబు అన్నారు.



# ఔటర్ రింగ్‌రోడ్డు టెండర్లపై సిట్ విచారణ

- అవినీతి అక్రమాలను వెలికి తీస్తామని వెల్లడి
- అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి ప్రకటన

**కబురు, హైదరాబాద్ డిసెంబర్ 19**

ఔటర్ రింగు రోడ్డు టెండర్లపై విచారణకు ఆదేశిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. ఓఆర్ఆర్ పై విచారణ జరిపేందుకు సిట్ ఏర్పాటు చేస్తామని సీఎం అన్నారు. సభ్యుల ఆమోదంతో విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. ఓఆర్ఆర్ టెండర్ల లీజుపై విచారణకు సిట్ ఏర్పాటు చేస్తామని, త్వరలోనే విధివిధానాలు ప్రకటిస్తామని అన్నారు. ఓఆర్ఆర్ పై జరపాలని హరీష్ రావు కోరడం అభినందనీయమని అన్నారు. ఓఆర్ఆర్ టెండర్లను ఎన్నికలకు హడావిడిగా, అప్పణంగా తక్కువ కట్టబెట్టారని విమర్శించారు. రూల్స్ లేకుండా హడావిడిగా అప్పనంగా ఎవరికో కట్టబెట్టారని, దేశం విడిచి పారిపోవాలనే ఓఆర్ఆర్ టెండర్లను అమ్ముకున్నారని బీఆర్ఎస్ నేతలపై సీఎం తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ క్రమంలో ఎన్నికల ముందు చేసిన ఆరోపణలకు అనుగుణంగా ఓఆర్ఆర్ టెండర్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిట్ విచారణకు ఆదేశించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు కోరిక మేరకు విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జైకా నుంచి నిధులు తెచ్చి ఓఆర్ఆర్ నిర్మించారు. దాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పన్నంగా టెండర్‌కు అప్పగించిందని ధ్వజమెత్తారు. ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్, ఐటీ కంపెనీలను తీసుకొచ్చి హైదరాబాద్‌ను విశ్వనగరంగా చేసింది కాంగ్రెస్ అన్నారు. క్రెడిట్ అంతా కాంగ్రెస్‌కే దక్కుతుందని తెలిపారు. అంతేకాకుండా ప్రజల అవసరాలు తీర్చాలని కృష్ణ, గోదావరి నీళ్లు తేవడానికి పీజేఆర్ ఉద్యమాలు చేశారని గుర్తుచేశారు. హైదరాబాద్‌కు మెట్రో రైలు తీసుకొచ్చింది కూడా కాంగ్రెస్సే అని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ అంతర్జాతీయ నగరంగా మారడానికి కాంగ్రెస్ కారణమని వివరించారు. వేల కోట్ల ఓఆర్ఆర్ ఆస్తిని అప్పన్నంగా అమ్ముకున్నారని బీఆర్ఎస్‌పై రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. ప్రజలు ఓడించబోతున్నారని తెలిసి.. అమ్మేసుకున్నారని ఆరోపించారు. దేశం విడిచిపెట్టి పోవాలనే ఉద్దేశంతోనే ఓఆర్ఆర్ ఆస్తులను గత ప్రభుత్వాధినేతలు అమ్మేసుకున్నారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. హరీశ్‌రావు విచారణ కోరారు.. ఆయన కోరిక మేరకు సిట్ విచారణకు ఆదేశిస్తున్నట్లు రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. విధివిధానాలు కేబినెట్‌లో చర్చించి విచారణ చేయిస్తామన్నారు. ఆర్ఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి సిట్ విచారణకు ఆదేశించడంపై హరీశ్‌రావు స్పందించారు. ఓఆర్ఆర్ టెండర్‌పై తాను విచారణ కోరలేదన్నారు. అయినా కూడా విచారణను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ముందు టెండర్ రద్దు చేసి విచారణకు ఆదేశించాలని కోరారు.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు రెండేళ్లలో పూర్తి : మంత్రి ఉత్తమ్



02

**కబురు, హైదరాబాద్ డిసెంబర్ 19**

బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు భూసేకరణకు రూ.37 కోట్లు విడుదల చేశామని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఈ వారంలో మరో రూ.22 కోట్లు విడుదల చేస్తామన్నారు. శాసనసభలో ఆయన మాట్లాడారు.అన్ని ప్రాజెక్టులను పద్ధతి ప్రకారం పూర్తి చేస్తున్నట్లు ఉత్తమ్ చెప్పారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయన్నారు. రెండేళ్లలో దీన్ని పూర్తి చేస్తామని తెలిపారు. కాస్ట్ బెనిఫిట్ రేషియో చూసుకుని సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని చెప్పారు.



## కేటీఆర్‌పై ఏసీబీ కేసు.. స్పందించిన ఎమ్మెల్సీ కవిత

**కబురు, హైదరాబాద్ డిసెంబర్ 19**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో ప్రతిపక్షాలకు సమాధానం చెప్పలేక కేటీఆర్‌పై అక్రమంగా, కక్షపూరిత కేసులు పెడుతున్నారని ఎమ్మెల్సీ కవిత ధ్వజమెత్తారు. కేసీఆర్, భారాసను రాజకీయంగా ఎదుర్కోలేకనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని 'ఎక్స్' వేదికగా మండిపడ్డారు.

02



## ఫార్ములా-ఈ కార్ రేసు కేసులో

# ఏ1గా కేటీఆర్

**కబురు, హైదరాబాద్ డిసెంబర్ 19**

ఫార్ములా-ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై కేసు నమోదైంది. ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అర్వింద్‌కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిపై తెలంగాణ ఏసీబీ కేసు నమోదు చేసింది. ఫార్ములా-ఈ కార్ రేసు వ్యవహారంలో పురపాలక శాఖ మాజీ మంత్రి కేటీఆర్‌పై విచారణ జరిపేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి ఇవ్వడంతో తదుపరి చర్యలకు ప్రభుత్వం ఉపక్రమించింది. అందులో భాగంగా ఈ వ్యవహారంపై విచారణ చేపట్టాల్సిందిగా అవినీతి నిరోధక శాఖ(అనిశా)కు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) శాంతికుమారి మంగళవారం లేఖ రాశారు.ఫార్ములా రేసు పూర్వాపరాలు, అనుమతి లేకుండానే హెచ్ఎండీఏ ఒప్పందం చేసుకోవడం, ఆర్‌బీఐ అనుమతి లేకుండా రూ.46 కోట్ల మేర విదేశీ కరెన్సీ చెల్లించడం వంటి వ్యవహారాలపై పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి ఫిర్యాదు మేరకు ఏసీబీ ఇప్పటికే కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే.

మిగతాది 2లో

## కేంద్ర క్యాబినెట్ నుంచి అమిత్ షాను తొలగించాలి: మంత్రి పొన్నం ప్రభాకర్

**కబురు, హైదరాబాద్ డిసెంబర్ 19**

కేంద్ర క్యాబినెట్ నుంచి అమిత్ షాను తొలగించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలకు ఆయనపై ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేయాలన్నారు. రాజ్యాంగ నిర్మాతను భాజపా అవమానిస్తే భారాస ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్నించారు. అంబేద్కర్‌పై భాజపా వైఖరిని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి బండి సంజయ్ చెప్పాలని డిమాండ్ చేశారు. అదానీ వ్యవహారంలో భారాస వైఖరి ఏంటని ప్రశ్నించారు.



2లో..

## టెన్త్ పరీక్షల షెడ్యూల్ విడుదల

**కబురు, హైదరాబాద్ డిసెంబర్ 19**



మిగతాది 2లో

తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110
కబురు
KABURU TELUGU DAILY

# ఫార్ములా-ఈ కార్ రేసు కేసులో ఏ1గా కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

ఇందులో కేటీఆర్‌తోపాటు పురపాలకశాఖ అప్పటి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్‌ను, చీఫ్ ఇంజినీర్‌ను బాధ్యులుగా పేర్కొన్నారు. అధికారులపై విచారణకు ప్రభుత్వం ఇంతకుముందే అనుమతి ఇచ్చింది. కేటీఆర్‌పై కేసు నమోదుకు గవర్నర్ నుంచి అనుమతి కోరగా, సుమారు నెల రోజుల తర్వాత ఇటీవల అనుమతి లభించింది. దీంతో ఏసీబీ విచారణ వేగవంతం చేసింది.

### 2023 ఫిబ్రవరిలో తొమ్మిదో సీజన్ రేసింగ్..

ఫార్ములా-ఈ ఆపరేషన్స్, ఎస్ నెక్ట్స్ జెన్, పురపాలకశాఖల మధ్య 9, 10, 11, 12వ సీజన్ల కార్ రేస్‌లు నిర్వహించేలా ఒప్పందం కుదిరింది. 2023 ఫిబ్రవరి 10, 11 తేదీల్లో నెక్లెస్‌రోడ్డులో తొమ్మిదో సీజన్ రేసింగ్ నిర్వహించారు. “అప్పటి మంత్రి కేటీఆర్ ఆమోదంతోనే ఒప్పందం కుదిరింది. శాఖాధిపతిగా ఎంవోయూ చేశా” అని ఒప్పందంపై ఐఏఎస్ అర్వింద్ కుమార్ సీఎస్‌కు సమాధానమిచ్చారు. ఈ రేసు నిర్వహించిన విదేశీ సంస్థకు హెచ్‌ఎండీఏ బోర్డు, ఆర్థిక శాఖ, ఆర్బీఐల అనుమతి తీసుకోకుండానే నేరుగా రూ.55 కోట్లు చెల్లించడం వివాదాస్పదంగా మారింది. ముఖ్యంగా రూ.46 కోట్ల వరకు డాలర్ల రూపంలో చెల్లించారనేది ప్రధాన అభియోగం. వీటన్నింటిపైనా అనిశా దర్యాప్తు చేయనుంది. ఈ వ్యవహారంతో సంబంధం ఉన్నట్లు భావించిన, అనుమానించిన వారందరికీ ఏసీబీ నోటీసులు ఇవ్వనుంది. వారిని విచారించి, వాంగ్మూలాలను నమోదు చేస్తుంది. అధికార దుర్వినియోగం జరిగినట్లు తేలితే సంబంధిత ఆధారాలను సేకరిస్తుంది. ముఖ్యంగా ఇందులో నిధుల మళ్లింపు కోణం ఏమైనా ఉందా...? అనే అంశంపై అనిశా ఎక్కువ దృష్టి సారించనుంది. ఫార్ములా సంస్థకు చెల్లించిన రూ.55 కోట్లు ఎక్కడెక్కడి నుంచి చివరికి ఎవరి ఖాతాలోకి వెళ్లాయనే కోణంలోనూ పరిశీలించే అవకాశముంది. ఫార్ములా-ఈ రేస్ నిర్వహించిన సంస్థలకు సైతం నోటీసులు జారీ చేయడానికి అవకాశముంది. అధికార దుర్వినియోగంపై ప్రాథమిక ఆధారాలు లభిస్తే... అందుకు బాధ్యులైన వారి అరెస్టు తప్పకపోవచ్చు. అదే జరిగితే మున్ముందు ఫార్ములా-ఈ కార్ రేసు వ్యవహారం సంచలనాత్మకంగా మారుతుందని భావిస్తున్నారు.

## సంపాదకీయం

# మైత్రీబంధంలో శుభ పరిణామం



ఇది కొంత ఊహించని పరిణామమే కావచ్చు. కానీ కొత్త ఆశలు చిగురింపజేసిన సంఘటన. శ్రీలంక నూతన అధ్యక్షుడు అరుణ కుమార దిసనాయకె తన తొలి విదేశీ పర్యటనకు భారతదేశాన్ని ఎంచుకోవడం, ఢిల్లీ రావడం ఇరుదేశాల మధ్య సత్సంబంధాలకు సానుకూల సూచన. శ్రీలంకలోని అధికార నేషనల్ పీపుల్స్ పవర్ కూటమిలో ప్రధాన భాగస్వామి, సైద్ధాంతికంగా మార్క్సిస్టు భావజాలం వైపు మొగ్గుచూపే రాజకీయ పక్షమైన జనతా విముక్తి పెరుమున (జేవీపీ), దానికి సారథిగా దిసనాయకె చైనా పక్షం వహిస్తారని భావించారు. పైగా రుణాలు, విదేశీ ప్రత్యక్ష పెట్టు బడులు సహా అనేక అంశాలలో ఆధారపడ్డ కొలంబోపై బీజింగ్ ప్రభావమూ తక్కువేమీ కాదు. మరోపక్క, 1980లలో ద్వీపదేశంలో తమిళ వేర్పాటువాదులతో శ్రీలంక అంతర్యుద్ధ వేళ సైన్యాన్ని పంపడం ద్వారా భారత జోక్యం చేసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ, జేవీపీ ఆది నుంచి భారత వ్యతిరేక వైఖరితో వ్యవహరించేది. పైపెచ్చు కొంత కాలంగా హిందూ మహాసముద్ర ప్రాంతంలో ప్రాబల్యం కోసం చైనా దూకుడుగా సాగుతూ, మనకు గుబులు పుట్టిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో భారత ప్రయోజనాలకు విరుద్ధంగా శ్రీలంక భూభాగాన్ని వినియోగించుకొనేందుకు అనుమతించేది లేదంటూ భారత పర్యటనలో శ్రీలంక అధ్యక్షుడు ఇచ్చిన హామీ మండువేసవిలో పన్నీటిజల్లు లాంటిది. ఉమ్మడి భద్రతా ప్రయోజనాలు, పరస్పర విశ్వాసం, పారదర్శకతతో క్రమం తప్పకుండా జరపా ల్సిన చర్చలను ఉభయ దేశాల సంయుక్త ప్రకటన ప్రతిఫలించడం విశేషం. ద్వీపదేశాధ్యక్షుడికీ, భారత ప్రధాని మోదీకీ మధ్య భేటీ ఉత్సాహజనకంగా సాగడం చెప్పు కోదగ్గ అంశం. భారత విదేశీ విధానానికి దీన్ని ఓ విజయ సూచనగానూ భావించవచ్చు. రాజపక్స లాంటి శ్రీలంక నేతలు భారత్‌ను అనుమానిస్తూ, ఉద్దేశపూర్వకంగానే చైనా గాఢపరిష్వంగంలోకి చేరిన సందర్భంలో... నూతన అధ్యక్షుడు తన తొలి పర్యటనకు చైనాను కాక భారత్‌ను ఎంచు కోవడం మళ్ళీ పల్లవిస్తున్న స్నేహరాగం అనుకోవచ్చు. వెరసి, చైనాకు స్వల్పంగా దూరం జరిగి, మళ్ళీ భారత్‌తో చిరకాల బంధాలను పునరుద్ధరించుకోవడానికి శ్రీలంక ముందుకు రావడం మారు తున్న ఆలోచనా సరళికి సంకేతం. నిజానికి, కరోనా అనంతర కాలంలో ఆర్థికవ్యవస్థ కుప్ప కూలి పోయి, చేదు అనుభవాలు ఎదురుకావడంతో కొలంబో మార్పు వైపు చూసింది. దానికి తోడు అక్కడ మునుపటి వంశపారంపర్య, కుటుంబపాలిత రాజకీయ పార్టీల స్థానంలో కొత్త రాజకీయ నాయకత్వ ఆవిర్భావం మరింత తోడ్పడింది. అలాగే, ఇరుగుపొరుగు దేశాలకు ప్రథమ ప్రాధాన్య మంటూ భారత్ అనుసరిస్తున్న విదేశాంగ విధానం లంకేయుల్ని ఆకట్టుకుంది. 2022లో శ్రీలంక ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుపోయినప్పుడు 500 కోట్ల డాలర్ల పైచిలుకు మేర భారత్ సాయంమరువరానిది. ఇవన్నీ కొలంబో ఆలోచనలో మార్పుకు దోహదం చేశాయి. హంబన్‌తోట నౌకాశ్రయాన్ని 99 ఏళ్ళ లీజు మీద చైనాకు కట్టబెట్టడం సహా అనేక తప్పులు శ్రీలంకను వెంటాడాయి. అప్పటి రాజపక్సే సర్కారు వైఖరితో దేశం అప్పుల కుప్పయింది. అలాగే, నిన్నటి దాకా చైనా నౌకలు తమ గూఢచర్య యాత్రలు సాగిస్తూ, నడుమ శ్రీలంక నౌకాశ్రయాల్లో నిష్పూచీగా లంగరు వేసేవి. కానీ, ఇప్పుడు దిసనాయకె తాజా ఆశ్వాసనతో పరిస్థితి మారింది. చైనా నౌకలకు అది ఇక మునుపటిలా సులభమేమీ కాదు. ఇంతమాత్రానికే శ్రీలంకపై చైనా పట్టు సడలిందనుకోలేం. ఢిల్లీ, కొలంబోల మధ్య పాత కథలకు తెరపడి, కొత్త అధ్యాయం మొదలైందనుకో వచ్చు. లంకకు నిధుల అందజేతలో చైనాతో పోటీ పడలేకున్నా, రక్షణ సహా అనేక అంశాల్లో భారత %-% శ్రీలంకల మధ్య ఒప్పందాలు కలిసొస్తాయి. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం, సౌరశక్తి %-% పవన విద్యుత్ శక్తి, డిజిటల్ కనెక్టివిటీ లాంటివి ఉపకరిస్తాయి. అలాగే, అభివృద్ధి చెందని దేశాలతో దౌత్య పరంగా ముందుకు సాగేందుకు... భారత్ కొంతకాలంగా రుణసాయం నమూనా నుంచి పెట్టుబ డుల ఆధారిత భాగస్వామ్యాల వైపు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అదీ కలిసొస్తోంది. అన్ని అంశాలకూ తాజా భేటీ ఒక్కటే సర్వరోగ నివారణి కాకున్నా, చేపల వేటకై శ్రీలంక జలాల్లోకి ప్రవేశిస్తున్న భారతీయ మత్స్యకారులకు ఆ దేశ నౌకాదళం నుంచి ఎదురవుతున్న ఇక్కట్లు, శ్రీలంకలోని తమిళుల ఆకాంక్షల లాంటివి కూడా తాజా భేటీలో ప్రస్తావనకు రావడం సుగుణం. అలాగే, భారత భద్రత, ప్రాంతీయ సుస్థిరత కీలకమని కూడా లంక గుర్తించిందనుకోవాలి. మొత్తం మీద, దిసనాయకె తాజా పర్యటన చిరకాల భారత %-% శ్రీలంక మైత్రీబంధానికి ప్రతీకగా నిలిచింది. అనేక సంవత్సరాల ఆర్థిక, రాజకీయ సంక్షోభం తర్వాత ద్వీపదేశం పునర్నిర్మాణ బాటలో సాగుతూ, ద్వైపాక్షిక సంబంధాల మెరుగుదల, ప్రాంతీయ సహకారాన్ని పెంపొందించుకోవడంపై శ్రద్ధ పెట్టడం సంతోషకరమే కాక శ్రేయోదాయకం. భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కొలంబో పర్యటన జరిపి, ఆ దేశ ఆర్థిక పునరుజ్జీవానికి మనం కట్టుబడి ఉన్నట్టు స్పష్టం చేయడం లాంటివి ఉపకరించాయి. ఫలప్రదమైన చర్చలకు బలమైన పునాది వేశాయి. సమీప సముద్రయాన పొరుగు దేశంగా వాణిజ్యం నుంచి ప్రాంతీయ భద్రతా పరిరక్షణ వరకు అనేక అంశాల్లో వ్యూహాత్మకంగా భారత్‌కు శ్రీలంక కీలకం. అదే సమయంలో విదేశాంగ విధానంలో దిసనాయకె ఆచరణాత్మకదృక్పథమూ అందివచ్చింది. మొత్తం మీద ఆయన తాజా పర్యటన, భారత - శ్రీలంకల మధ్యసంబంధాలు కొంత మెరుగవడం ఇరుపక్షాలకూ మేలు చేసేవే. పరస్పర ప్రయోజనాలను అది కాపాడుతుంది. ప్రస్తుత పరిస్థితుల్లో రెండు దేశాలకూ కావాల్సింది అదే!

# కేటీఆర్‌పై ఏసీబీ కేసు.. స్పందించిన ఎమ్మెల్సీ కవిత

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ పార్టీ చర్యలు, వ్యవహరిస్తోన్న తీరును తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. “మేమంతా తెలంగాణ ఉద్యమం నుంచి వచ్చిన కేసీఆర్ సైనికులమనే విషయాన్ని సీఎం గుర్తుపెట్టుకోవాలి. అక్రమంగా కేసులు పెడుతూ మీరు చేస్తున్న ప్రయత్నాలు మమ్మల్ని భయపెట్టలేవు. మేం మరింత బలపడతాం. మా పోరాటం కొనసాగుతూనే ఉంటుంది. తెలంగాణ స్ఫూర్తి గెలుస్తుంది” అని కవిత అన్నారు.

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు రెండేళ్లలో పూర్తి : మంత్రి ఉత్తమ్

మొదటిపేజీ తరువాయి

స్టేషన్ ఘన్‌పూర్ కాల్వకు రూ.120 కోట్లు మంజూరు చేశామని.. త్వరలో టెండర్లు పిలుస్తామని ఉత్తమ్ పేర్కొన్నారు. మరోవైపు భారాస సభ్యులు సభాహక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారు. సభ ఆమోదం పొందని భూ భారతి బిల్లును చట్టంగా ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించారు. సభ్యుల హక్కులకు భంగం కలిగించేలా వ్యహరించారంటూ నోటీసులు ఇచ్చారు. శాసనసభ్యుల హక్కులను పరిరక్షించాలని సభాపతిని కోరారు.

# కేంద్ర క్యాబినెట్ నుంచి అమిత్ షాను తొలగించాలి: మంత్రి పొన్నం ప్రభాకర్

మొదటిపేజీ తరువాయి

అంతకుముందు అసెంబ్లీ ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించారు. టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. అమిత్ షా క్షమాపణలు చెప్పాలని నేతలు డిమాండ్ చేశారు.

# టెన్త్ పరీక్షల షెడ్యూల్ విడుదల

మొదటిపేజీ తరువాయి

**హైదరాబాద్:**
తెలంగాణలో టెన్త్ పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. ఈ మేరకు స్కూల్ ఎడ్యుకేషన్ శాఖ గురువారం(డిసెంబర్ 19) ఒక ప్రకటన విడుదల చేసింది. వచ్చే ఏడాది(2025) మార్చి 21 నుంచి ఏప్రిల్ 2 వరకు టెన్త్ పరీక్షలు జరగనున్నాయి. మార్చి 21న ఫస్ట్ లాంగ్వేజ్, మార్చి 22న సెకండ్ లాంగ్వేజ్, మార్చి 24న ఇంగ్లీష్, 26న గణితం, 28న ఫిజిక్స్, 29న బయోలజి, ఏప్రిల్ 2న సోషల్ స్టడీస్ పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9.30నుంచి మధ్యాహ్నం 12.30వరకు పరీక్షలు జరగనున్నాయి. ఇప్పటికే తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్‌ను ఇంటర్ బోర్డు ప్రకటించిన విషయం తెలిసిందే.

# వాడీవేడీగా అసెంబ్లీ సమావేశాలు

**ఆర్థికస్థితిపై చర్చ పట్ల విపక్షాల అసహనం**
**సమాచారం లేకుండా చర్చ పెట్టారని ఆక్షేపణ**
**విపక్షాల తీరుపై మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు**

**హైదరాబాద్,డిసెంబర్19**
తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాడీవేడిగా సాగుతున్నాయి. సభ కార్యకలాపాలపై సభ్యులకు సరిగ్గా సమాచారం ఇవ్వట్లేదని విపక్షాలు అసహనం వ్యక్తం చేశాయి. శాసనసభ నడుపుతున్న తీరుపై విపక్షాలు ఆక్షేపించాయి. సమాచారం లేకుండా ఆర్థిక పరిస్థితిపై చర్చ పెట్టారని విమర్శించాయి. శాసనసభ నిబంధనల ప్రకారం సభ నిర్వహించాలని ఎంఐఎం పక్షనేత అక్బరుద్దీన్.. స్పీకర్ దృష్టికి తెచ్చారు. శాసనసభ నడిపే తీరు ఇది కాదని భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. సభ్యులకు సమాచారం లేకుండా ఎలా మాట్లాడతారని భాజపా పక్షనేత మహేశ్వర్‌రెడ్డి స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో విపక్ష, అధికార సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగి.. సభలో గందరగోళం నెలకొంది. విపక్ష సభ్యుల విమర్శలపై మంత్రి శ్రీధర్‌బాబు స్పందించారు. సభ నిర్వహణలో కొంత సమాచార లోపం జరిగింది... దీనికే స్పీకర్ సారీ చెబుతారా? అని మండిపడ్డారు.

# వర్షంలో బంగారం వేట.. వరదలో కొట్టుకొచ్చే నాణేలు..

## ఈ బంగారు బావి ఎక్కడుందో తెలుసా?



ఇది అత్యంత పురాతన బావి.. దక్షిణ భారత దేశంలో మొట్ట మొదటి బావిగా చరిత్రకారులు చెబుతున్నారు. ఇలాంటి బావులు చూడటం అరుదు..! పూర్వీకులు ఎంతో నైపుణ్యంతో చెక్కిన శిల్పకళా సంపద. చుట్టూ రాతి కట్టడంతో, ఇరు వైపుల గదులతో అందంగా కనిపిస్తుంది. అయితే, ఈ బావి లో భారీగా బంగారు సంపద ఉందని చరిత్ర ఆనవాళు ద్వారా తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆగంతకులు నిరంతరం తవ్వకాలు చేస్తున్నారు. ఈ బావి లో ఎటు చూసిన తవ్వకాలనే కనబడుతున్నాయి. కరీంనగర్ సమీపంలో ఎలగందుల పురాతన గ్రామం ఉంది. ఈ ఖిల్లాకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఈ ఖిల్లా నుంచీ.. 500 మీటర్ల దూరంలో నాగయ్య బావి ఉంది. ఈ బావికి సమీపంలో నాగదేవాలయం ఉంటుంది. అందుకే.. దీనికి నాగయ్య బావిగా పిలుస్తుంటారు స్థానికులు. ఈ బావి కాకతీయులు కాలంలో నిర్మాణం చేపట్టారు. పూర్తిగా రాయితో కట్టడాలు నిర్మించారు. ఇప్పటికీ.. ఈ కట్టడాలు చెక్కు చెదురులేదు. ఈ బావిలో రాజులు.. రాణులు స్నానం ఆచరించేవారని చరిత్ర చెబుతోంది. ఈ బావి పక్కన రెండు పురాతన గదులను నిర్మించారు. కాకతీయులు వారి సంపదన ఈ బావి పక్కనే దాచి పెట్టారని చరిత్ర ఆనవాళ్ల ద్వారా తెలుస్తోంది. దీనిని బంగారు బావిగా కూడా పిలుస్తారు. పై నుంచి కింది వరకు రాళ్లతో నిర్మాణం చేపట్టారు. దేవాలయ నిర్మాణం లాగానే.. ఈ బావి ని నిర్మించారు. ఈ బావి లో ఎప్పటికీ నీరు ఉంటుంది. అయితే బంగారు బావిపై కన్నేసిన దుండగులు గుప్త నిధుల కోసం తవ్వకాలు జరుపుతున్నారు. దీంతో అందమైన బంగారు బావి కళావిహీనంగా మారిపోయింది. ముఖ్యంగా వేసవి కాలంలో తక్కువ నీరు ఉన్న సమయంలో దుండగులు తవ్వకాలు చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. బావి పక్కన ఉన్న గదుల్లో తవ్వకాలు చేపడుతున్నారు. బంగారం కూడా దొరికిందనే ప్రచారం సాగింది. అంతేకాదు. భారీ వర్షాలు కురిసినప్పుడు బావి నీరు బయటకు వస్తుంది. ఆ సమయంలో బంగారు నాణెలు కొట్టుకు వస్తాయంటున్నారు స్థానికులు. అందుకే ఈ ప్రాంతంలో గుప్త నిధుల ముఠా ఎప్పుడూ సంచరిస్తూ ఉంటుంది. గతంలో మేకతో పాటు, ఇతర జంతువులను ఈ బావి సమీపంలో బలి ఇచ్చి అనవాళ్లను స్థానికులు గుర్తించారు. పసుపు, కుంకుమతో పాటు పూజ సామాగ్రి పెట్టారు. ఇది చూసి స్థానికులు భయపడుతున్నారు. అమవాస్య, ఇతర రోజుల్లో.. ఈ బావి సమీపంలో తవ్వకాలు చేస్తున్నారు గుప్త నిధుల ముఠాలు. అయితే సహజంగానే. కాకతీయులు ఎక్కడ పాలన చేసినా అక్కడ.. నిధులు ఉంటాయని చరిత్ర చెబుతోంది. భారీ సంపద దాచిపెడుతుంటారు. కట్టడాల సమీపంలో బంగారం దాచిపెట్టేవారు. ఈ బావి సమీపంలో కూడా బంగారం ఉందనే ప్రచారం జోరుగా ఉంది. అందుకోసం నిరంతరం తవ్వకాలు చేస్తున్నారు. అయితే, ఈ బావిలోని నీరు పూర్తిగా స్వచ్ఛంగా ఉంటుంది. పురాతన బావి ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉన్నప్పటికీ.. ఇలాంటి బావులు కనబడటం అరుదు. పూర్తిగా రాతి కట్టడాలతో నిర్మించిన ఈ బావి.. దాదాపు 60 ఫీట్ల వరకు లోతు ఉంటుంది. బావి పక్కన బట్టలు మార్చుకునే గదులు.. విశ్రాంతి తీసుకునే గదులు ఉన్నాయి. ఈ బంగారు బావిపై అందరి దృష్టి ఉంది. ఈ బావిని చూడడానికి పర్యాటకులు వస్తున్నారు. చరిత్రలో భాగమైన బంగారు బావి నిరాదరణకు గురై రూపు రేఖలు కోల్పోతుంది. సరైన రక్షణ చర్యలు లేవు. ఈ బావి ని పర్యాటక ప్రాంతంగా మార్చాలని స్థానికులు కోరుతున్నారు. శిల్ప సంపదతో పాటు.. చరిత్రకారులు చెక్కిన నాటి శిలాక్షరాలను నేటి తరానికి అందించాల్సిన అవసరం ఉంది.

కబురు
KABURU TELUGU DAILY
శుక్రవారం డిసెంబర్ 20 2024

## ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేపట్టిన అధికారులు



కబురు న్యూస్, బాన్సువాడ, డిసెంబర్,19
బాన్సువాడ మున్సిపల్ పరిధిలోని రెండో వార్డ్ లో గురువారం మున్సిపల్ అధికారులు ప్రజాపాలన ఇచ్చిన దరఖాస్తులను అనుసరించి ఇందిరమ్మ ఇండ్ల సర్వే ను చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు తుల శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి వీర రెడ్డి,వార్డు అధికారి మణికంఠ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హోం మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేసిన దళిత సంఘ నాయకులు



కబురు న్యూస్, బాన్సువాడ, డిసెంబర్ 19

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను గురువారం బాన్సువాడ మండలంలోని బోర్లం గ్రామంలో అంబేద్కర్ సంఘ సభ్యులు, దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల చేత గెలిచిన కేంద్రమంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు నర్సింలు, మన్నె విట్టల్ ,మన్నె చిన్న సాయిలు, మహేష్, దిలీప్, రాజారామ్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హన్మజీపేట్ ను మండల కేంద్రంగా ప్రకటించాలి..
### మాజీ ఎంపిటిసి సుధాకర్ రెడ్డి

కబురు న్యూస్, బాన్సువాడ డిసెంబర్ 19



గట్టు మీది ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయినా హన్మాజిపేట్ మండల కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని మాజీ ఎంపీటీసీ సుధాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ స్పీకర్ స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కోనాపూర్, సంగోజిపేట్, హన్మజీపేట్, కాదులాపూర్, తదితర గ్రామాల ప్రజలకు గత ఎన్నికల్లో హన్మజీపేట్ మండల కేంద్రంగా ప్రకటిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారని, స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి చొరవ తీసుకొని ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా హన్మజీ పేట్ మండల కేంద్రంగా ప్రకటించాలన్నారు. ఇటీవల రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ హనుమాజిపేట్ మండలం గా చేసేందుకు తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని చెప్పారని, ఎమ్మెల్యే, కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ ఇద్దరు కలిసి శాసనసభ సమావేశాల్లోనే హన్మజీపేట్ మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. గట్టు మీది ప్రాంత ప్రజలకు రెవిన్యూ సేవలు, వైద్య సేవలు అందాలన్న బాన్సువాడ మండల కేంద్రానికి వెళ్లాలంటే సుమారు 20 కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వస్తుందని, రాష్ట్రంలో ఏ మండల కేంద్రంలో కూడా ఇంత దూరం లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం హన్మాజీపేట గ్రామానికి మండల కేంద్రంగా ఏర్పాటు చేసి ప్రజల అవసరాలకు తగ్గట్టుగా పనిచేయాలన్నారు.

## అక్రమ కేసులతో మా గొంతులను నొక్కలేరు
### - ఎక్స్ లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత...

కబురు న్యూస్,నిజామాబాద్, డిసెంబర్ 19 :



రాజకీయంగా ఎదుర్కోలేక బీఆర్ఎస్ పార్టీ,కేసీఆర్ ని లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం బనాయిస్తున్న అక్రమ కేసుల డ్రామాను తెలంగాణ ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని,పోరాటం మాకు కొత్త కాదని అక్రమ కేసులతో మా గొంతులను నొక్కలేరని ఎక్స్ వేదికగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాసుకొచ్చారు.గురువారం కేటీఆర్ తో ఉన్న ఫోటోని ఎమ్మెల్సీ కవిత ఎక్స్ లో షేర్ చేశారు.అసెంబ్లీలో చర్చకు ధైర్యం చేయలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై అక్రమ కేసులతో భయభ్రాంతులకు గురి చేసే ప్రయత్నం చేయడం రాజకీయ అమాయకత్వం తప్ప మరొకటి కాదని సీఎం రేవంత్ రెడ్డి దయచేసి తెలుసుకోవాలన్నారు.మేము కేసీఆర్ కి సైనికులమని,తెలంగాణ ఉద్యమ పోరాటం నుంచి పుట్టిందని మీ చిల్లర వ్యూహాలు మమ్మల్ని భయపెట్టవని మా సంకల్పానికి మరింత బలం చేకూరుస్తాయన్నారు.

# అమిత్ షా ను వెంటనే సస్పెండ్ చేయాలి

### - నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశ వేణు...

కబురు న్యూస్,నిజామాబాద్, డిసెంబర్ 19 :

పార్లమెంటులో కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా పీసీసీ పిలుపుమేరకు గురువారం నిజామాబాద్ నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశ వేణు ఆధ్వర్యంలో పూలాంగ్ చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపి అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ డీ.రాజేశ్వర్ మాట్లాడుతూ, పార్లమెంటులో అంబేద్కర్ ని కించపరుస్తూ మాట్లాడిన అమిత్ షా ను వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశానికి



రాజ్యాంగాన్ని అందించి ఇతర దేశాలకు ప్రజాస్వామ్యంలో భారతదేశం ఆదర్శంగా ఉండే విధంగా రాజ్యాంగాన్ని నిర్మించిన వ్యక్తి అంబేద్కర్ ని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే దేశం అల్లకల్లోలం కాకుండా శాంతి యుతంగా శాంతిభద్రతలతో ఉందని, అలాంటి గొప్ప వ్యక్తిని అవమానించేలా మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను రాష్ట్రపతి కలగజేసుకొని సస్పెండ్ చేయాలని,రాజ్యాంగ నిర్మాత దేశ ప్రజలందరికీ దేవుడితో సమానమైన అంబేద్కర్ ని అవమానించిన అమిత్ షా కేంద్ర మంత్రిగా ఉండడం అనేది సిగ్గుచేటని వెంటనే ప్రజలకు క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్,జిల్లా ఎన్ఎస్ యు ఐ అధ్యక్షులు వేణు రాజ్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాజ నరేందర్ గౌడ్,మాజీ నగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రీతం, నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు వినయ్,నగర ఎస్టీ సెల్ అధ్యక్షులు సుభాష్,నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబుద్,మాజీ మేయర్ ఆకుల సుజాత,లవంగ ప్రమోద్,సంగెం సాయిలు,మహిళా కాంగ్రెస్ నాయకులు గాజుల సుజాత,అపర్ణ,మాజీ సిసిఎల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు రాజుగాగన్,ఆకుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు...

కబురు న్యూస్,బోధన్ డిసెంబర్19..
బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ లో గల శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం లయన్స్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ దంపతులు వేమూరి లక్ష్మీ, బసవేశ్వర రావు, స్థానికులు నవీన్ అప్పు, అద్వైత్ గౌడ్ లు అయ్యప్ప స్వాములకు భిక్షా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముందుగా ఆలయంలో అయ్యప్ప స్వామికి



ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు. ఈ పూజ కార్యక్రమంలో అయ్యప్ప సేవ సమితి ట్రస్ట్



సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## మూడో కల్లు డిపో పునఃప్రారంభించాలి



కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,డిసెంబర్ 19 :

నగరంలోని మూడో కల్లు డిపో మూసి వేయడంతో ఉపాధి కోల్పోయి ఇబ్బందులు పడుతున్నామని,తమపై దయతలచి కల్లు డిపోను ప్రారంభించాలని గీత కార్మికులు ఎక్సైజ్ సూపరింటెండెంట్ కు గురువారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కల్లు డిపో మూసివేయడంతో 29 మంది కార్మికులు,200మంది సభ్యులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కల్లు దుకాణాలనూ తెరిపించాలని కోరారు.

## సేంద్రియ వ్యవసాయ సాగుతో లాభాలు



కబురు న్యూస్,నిజామాబాద్, డిసెంబర్ 19 :

సేంద్రియ వ్యవసాయ సాగుతో ఎన్నో లాభాలు తెస్తుందని రాష్ట్ర ఫార్మర్ వెల్ఫేర్ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ అన్నారు.నగరంలోని న్యాల్ కల్ రోడ్ లో సేంద్రియ సాగు చేస్తున్న ఆకుల పాపయ్య వ్యవసాయ క్షేత్రాన్ని కమిషన్ సభ్యుడు గడు గంగాధర్ ముదక్ పల్లి రైతులతో కలిసి సందర్శించారు.వ్యవసాయంలో రెట్టింపు లాభాలకు సేంద్రియ సాగు ఎంతో ఉపయోగపడుతుందని ఆరోగ్యకరమైన వ్యవసాయ ఉత్పత్తులు కూడా లాభాలు తెచ్చిపెడతాయని అన్నారు.

## ప్రజలకు ఇబ్బందిగా కలగకుండా వాహనాలను పార్కింగ్ చేయాలి.. ఎస్సై అశోక్

కబురు న్యూస్, బాన్సువాడ, డిసెంబర్ 19



బాన్సువాడ పట్టణంలో వాహనదారులు తమ వాహనాలను రోడ్లపై ఇష్టారాజ్యంగా పార్కింగ్ చేయకుండా పార్కింగ్ కొరకు మార్కు వేసిన దాంట్లోనే తమ వాహనాలు నిలపాలని ఎస్సై అశోక్ అన్నారు. గురువారం పట్టణంలోని రహదారికి ఇరువైపులా ఇష్ట రాజ్యాంగ పార్కింగ్ చేసిన వాహనదారులను ట్రాఫిక్ నిబంధనలపై సూచనలు చేశారు. పాదచారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. వాహనదారులు వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలను తప్పనిసరి ఉంచుకోవాలని తనిఖీల సమయంలో పోలీసులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ శంకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పాఠశాల విద్యార్థులకు షీ టీమ్ పై అవగాహన...




కబురు న్యూస్,బోధన్ డిసెంబర్ 19..
బోధన్ డివిజన్ షీ టీమ్ ఆధ్వర్యంలో పట్టణంలోని రాకాసిపేట్ లో గల ప్రభుత్వ పాఠశాలలో షీ టీమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్



సిబ్బంది విజయ్, సుజాత లు మహిళలపై జరిగే నేరాల గురించి టి-సేఫ్ యాప్, డయల్ 100, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, జేజే చట్టం, సైబర్ నేరాల గురించి విద్యార్థిని, విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## డయల్ యువర్ ఆర్టీసీ డిఎం కార్యక్రమాన్ని వినియోగించుకోవాలి...

కబురు న్యూస్,బోధన్ డిసెంబర్19..
నేడు నిర్వహించే డయల్ యువర్ ఆర్టీసీ డిఎం కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని బోధన్ ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బస్సులో ప్రయాణించే ప్రయాణికులు ఆర్టీసీ సంస్థకు ఏవైనా సలహాలు,సూచనలు చేయాలని అనుకునే వారు శుక్రవారం సాయంత్రం 4నుండి 5వరకు ఏర్పాటు చేయనున్న డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో 9959226001నంబర్ ను సంప్రదించాలని సూచించారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆర్టీసీ సంస్థకు తగు సలహాలు, సూచనలు అందించాలని ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్ కోరారు.

## జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలకు రక్షిత

కబురు న్యూస్,నిజామాబాద్ స్పోర్ట్స్,డిసెంబర్ 19 :



రాష్ట్ర నెట్ బాల్ సంఘం ఆదేశాలను మేరకు మహబూబాద్ జిల్లాలో 68వ అండర్ 19 రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలో పల్లపు రక్షిత రాణించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు జెడ్పిహెచ్ఎస్ సారంగాపూర్ హెచ్ఎం లలిత వ్యాయామ ఉపాధ్యాయుడు కృష్ణంరాజు ఓ ప్రకటనలో తెలిపారు.ఈ నిర్మల్ పోటీలకు తమ పాఠశాలలో నుంచి రక్షిత,తిరుమల,కావేరి,ఆర్తి,ప్రతిభ బాలుర విభాగంలో రాహుల్ కార్తీక్ లు సైతం పాల్గొని రాణించారని వారు తెలిపారు. ఈ సందర్భంగా సారంగాపూర్ విలేజ్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు సుదర్శన్ హనుమంతు రక్షిత కు 4 వేల ప్రోత్సాహకంగా అందజేశారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సత్యనారాయణ రాధాకృష్ణ గోపాల్ పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు

# పక్కాగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే






**– కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు...**

**కబురు న్యూస్,నిజామాబాద్,డిసెంబర్ 19 :**

ఇందిరమ్మ ఇళ్ళ సర్వేను పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. మోర్తాడ్ మండల కేంద్రంలో, వడ్యాట్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను కలెక్టర్ గురువారం పరిశీలించారు. సర్వేయర్లు దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి వివరాలు సేకరిస్తున్న తీరును పరిశీలించారు. మొబైల్ యాప్ లో నమోదు చేసిన వివరాలు దరఖాస్తుదారుల వాస్తవ వివరాలతో సరిపోయాయా లేదా అన్నది గమనించి, అధికారులకు పలు సూచనలు చేశారు. సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని, దరఖాస్తుదారుల స్థితిగతులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలిస్తూ,పూర్తి సమాచారాన్ని సేకరించి మొబైల్ యాప్ లో పొందుపరచాలని తెలిపారు. దరఖాస్తుదారులు ప్రస్తుతం నివసిస్తున్న ఇంటి ఫొటోతో పాటు వారి ఫొటోను,స్వంత ఇల్లు అయితే నిర్ధారిత డాక్యుమెంట్లు కానీ, ఇంటి పన్ను చెల్లించిన రసీదు లను యాప్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు.సొంత ఇల్లు నిర్మించుకునేందుకు దరఖాస్తుదారు చూపిన నివేశన స్థలం,దాని డాక్యుమెంట్లను యాప్ లో పొందుపర్చాలని సూచించారు.ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా ఈ నెలాఖరులోగా సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.

**జ్యోతిబాపూలే పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్**

మోర్తాడ్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.స్టోర్ రూమ్,కిచెన్,డైనింగ్ హాల్ తదితర వాటిని పరిశీలించారు.స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం,ఇతర సరుకుల నాణ్యతను,విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని పరిశీలించి నిర్వాహకులకు కీలక సూచనలు చేశారు. డైట్ చార్జీలను 40శాతం వరకు పెంచుతూ ప్రభుత్వం ఇటీవలే అమలులోకి తెచ్చిన కొత్త మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అన్నది గమనించారు. ఆహార పదార్థాలను భద్రపరిచే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేయాలని నిర్వాహకులకు సూచించారు. నిర్లక్ష్యానికి తావివ్వకుండా, మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. విద్యార్థులకు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించేందుకు వీలుగా పాఠశాలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించి, అందుబాటులో ఉంచిన ఔషధాలు, వాటి కాలపరిమితిని తనిఖీ చేశారు. ఇదివరకు ఆరోగ్య పరీక్షలు జరిపిన విద్యార్థులకు కూడా మళ్లీ క్రమం తప్పకుండా హెల్త్ చెకప్ నిర్వహించాలని అన్నారు. అనంతరం పదవ తరగతి గదిని సందర్శించిన కలెక్టర్ విద్యార్థులను పలకరించారు. పలు ప్రశ్నలు అడిగి వారి విద్యా సామర్థ్యాన్ని అంచనా వేశారు.చక్కగా చదువుకుని వృద్ధిలోకి రావాలని మార్గనిర్దేశం చేశారు.ఆయా సబ్జెక్టులలో వెనుకబడి ఉన్న విద్యార్థులను



గుర్తించి,వారికి ప్రత్యేక బోధన అందిస్తూ,మరింత మెరుగైన ఫలితాలు వచ్చేలా అంకిత భావంతో కృషి చేయాలని పాఠశాల నిర్వాహకులను కలెక్టర్ ఉద్బోధించారు.కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజా గౌడ్,ఎంపీడీవో తిరుమల,తహసిల్దార్ సత్యనారాయణ,పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకే నూతన కోర్సులు... ప్రిన్సిపల్ వేణుగోపాల చారి



**కబురు న్యూస్, బాన్సువాడ, డిసెంబర్ 19**

గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు డిగ్రీ కళాశాలలో ఉపాధి కోర్సులు పెట్టడం జరుగుతుందని ప్రిన్సిపల్ వేణుగోపాలస్వామి అన్నారు. గురువారం డిగ్రీ కళాశాల ఇటీవల అటానమస్ గుర్తింపు పొందడంతో మొదటిసారి అకాడమీ కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దినదిన అభివృద్ధి చెందుతున్న డిగ్రీ కళాశాలకు అటానమస్ స్థాయికి ఎదిగిన కళాశాలలో ప్రతి ఒక్కరి కృషి ఉందని, స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కృషితో వేలాదిమంది గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్య అందించడంతోపాటు, రాబోవు రోజుల్లో మరిన్ని ఉపాధి కూర్చులను కళాశాలలో ప్రవేశపెట్టాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ గంటా చంద్రశేఖర్, హరిత, రాంబాబు తుకారం, డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్, న్యాయవాది భూషణ్ రెడ్డి, కృష్ణారెడ్డి, వినయ్ కుమార్, ముస్తఫా, బట్టు విట్టల్, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న సీఎం కప్ క్రీడా పోటీలు

**కబురు న్యూస్,నిజామాబాద్ స్పోర్ట్స్,డిసెంబర్ 19 :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం సీఎం కప్-2024 క్రీడాకారులకు పోటీలు కొనసాగుతున్నాయి.ఈ పోటీలు గ్రామపంచాయతి స్థాయి,మండల స్థాయి, జిల్లా స్థాయి , రాష్ట్ర స్థాయిలలో నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా స్థానిక పాత్ర కలెక్టరేట్ మైదానంలో గురువారం కబడ్డీ నాగారం స్టేడియంలో స్థానిక స్విమ్మింగ్ పూల్ ఆవరణలో రెజ్లింగ్ పోటీలను నిర్వహించారు.కలెక్టరేట్ మైదానంలో కబడ్డీ పోటీలను జిల్లా డివైస్ ఓ ముత్తన్న జిల్లా కమిటీ అసోసియేషన్ కార్యదర్శి గంగారెడ్డి లో క్రీడాకారులను పరిచయం చేసుకొని కబడ్డీ పోటీలను



ప్రారంభించారు.అనంతరం వారు



మాట్లాడుతూ,ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన క్రీడా పోటీలను సైతం జిల్లాకు స్థానం కల్పించి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్ రెడ్డి,మోహన్ సార్ ,విద్యాసాగర్ రెడ్డి,మల్లేశ్ గౌడ్,గోపి రెడ్డి ,భూమరెడ్డి,రాజేందర్ శ్యామ్,కబడ్డీ కోచ్ ప్రశాంత్, పరంజ్యోతి,రాజేష్,రాము, సురేష్,యాదగిరి,రమణ,రాజ్ కుమార్,జ్యోతి,సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## పత్రీజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం కృషి చేద్దాం

**– ధ్యాన మహాసభలను విజయవంతం చేయాలి...**

**– సాయి కృష్ణారెడ్డి..**

**కబురు న్యూస్ కడ్తాల్, డిసెంబర్ 19 :**

ప్రపంచ శాంతి కొరకు రంగారెడ్డి జిల్లాలోని కడ్తాల్ మండలం అన్మాస్ పల్లి గ్రామంలో గల మహేశ్వర మహా పిరమిడ్ పత్రీజీ కైలాస పూరి లో ఈనెల 21 నుండి 31 తేదీ వరకు జరిగే ధ్యాన మహా యోగ కార్యక్రమాలను విజయవంతం చేయాలని న్యాయవాది సాయి కృష్ణారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ,ఈనెల 21 తేదీన జరిగే ప్రారంభ వేడుకలకు కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు పరమహంస పరివాజరక బాలయోగి శ్రీరాములు మహారాజ్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని జిల్లాలోని ప్రజలు ధ్యాన బంధువులు,మాస్టర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.పత్రీజీ భక్తులు అధిక సంఖ్యలో హాజరై 11 రోజులపాటు జరిగే కార్యక్రమంలో ప్రతిరోజు ఉదయం 5 గంటల నుంచి 8 గంటల వరకు మూడు గంటల అఖండ ధ్యానం కార్యక్రమం తో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు,స్వాముల ఆధ్యాత్మిక సందేశాలతో పాటు భక్తులకు అల్పాహారంతో పాటు మహా అన్నదాన ప్రసాదం కార్యక్రమానికి నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

## మాల మహానాడు నాయకుల ముందస్తు అరెస్టులు...



**కబురు న్యూస్,బోధన్ డిసెంబర్ 19..**

సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య పిలుపు నిచ్చిన సందర్బంగా చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా గురువారం బోధన్ పట్టణ మాల మహానాడు నాయకులను పట్టణ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు ఆనంపల్లి ఎల్లయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాలలు ముందుండి ఓట్లు వేసి గెలిపించారని, ప్రభుత్వానికి మద్దతు ఇవ్వకుండా మనువాదులకు సపోర్ట్ చేసిన నాయకులకు కాంగ్రెస్ ప్రభుత్వం వత్తాసు పలకడం సరైంది కాదని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగబద్ధంగా జరిగేంతవరకు తమ పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. రాష్ట్రంలో దళితుల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ల శాతం పెంచేందుకు కృషి చేయాలని అన్నారు. అరెస్ట్ చేసిన వారిలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి ఈశ్వర్, మాల మహానాడు బోధన్ డివిజన్ ఉపాధ్యక్షుడు కారం స్వామి, డివిజన్ నాయకులు పల్లాటి యాదగిరి, శ్రీనివాస్ ఉన్నారు.

## డిపో ఆవరణలో మొక్కను నాటిన ఆర్టీసీ ఆర్ఎం జ్యోత్న

**కబురు న్యూస్ బాన్సువాడ డిసెంబర్ 19,**

బాన్సువాడ ఆర్టీసీ డిపోను గురువారం రీజినల్ మేనేజర్ జోష్న సందర్శించి డిపోలోని రికార్డులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా డిపో నడుపుతున్న సర్వీస్ వివరాలను ఆమె డిపో మేనేజర్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిపో ఆవరణలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ ఎం సరస్వతి, డిపో మేనేజర్ సరితా దేవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఉన్నత వ్యక్తిత్వ వికాసానికి శ్రీచైతన్య గ్లోబల్ విస్తా స్కూల్: శ్రీ జె.డి. లక్ష్మీనారాయణ ఐ.పి.ఎస్.

**ఖమ్మం కబురు న్యూస్:-**

స్థానిక పుట్ట కోట రోడ్ లోని శ్రీచైతన్య గ్లోబల్ విస్తా స్కూల్ నందు ఈవేళ విద్యార్థులతో జె.డి. లక్ష్మీనారాయణ గారు మాట్లాడారు. దీనికి పిల్లలతో వివిధ అంశాల గురించి ముచ్చటించి వాళ్ళకి తగిన సూచనలు ఇస్తూ భవిష్యత్తులో ఎలా ఎదగాలి, ఏ విధంగా మనం సమాజానికి ఉపయోగపడాలి. వివేకానంద, మరియు అబ్దుల్ కలాం జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి అని తెలిపారు. సి.వి. రామన్, న్యూటన్ వలె ఆలోచించాలి అని వివరించారు. భవిష్యత్తులో శాస్త్రవేత్తలు గా తయారుకవలన్నారు. స్కూల్ లో ఉన్న అడ్వాన్స్డ్ కంప్యూటర్ ల్యాబ్, రోబోటిక్ ల్యాబ్, అడ్వాన్స్డ్ ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయోలాజికల్ ల్యాబ్స్, ప్రైమరీ పిల్లల కోసం ఏర్పాటుచేసిన యాక్టివిటీ బేస్డ్ ల్యాబ్స్ సందర్శించి మిక్కిలి కొనియాడారు. ఖమ్మం లో ఈవిధమైన ఇన్ఫ్రా తో, పిల్లలలో ప్రశ్నించే తత్వాన్ని ప్రోత్సహించే కరికులంను ఏర్పాటు చేసిన యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. పిల్లలు అడిగిన ప్రశ్నలకు చాలా ఓపికతో సమాధాలు ఇచ్చారు. పిల్లలు ఆయనకు మొక్కలను బహుమతి గా ఇచ్చి సత్కరించారు. కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీమతి శ్రీ విద్య మరియు పాఠశాలల డీ.జీ.ఎం శ్రీ చైతన్ మదూర్ ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు

# చివరి ఆయకట్టు వరకు సాగునీరందిస్తం..ప్రణవ్.

కబురు న్యూస్, హుజురాబాద్ డిసెంబర్ 19...

- రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం.



హుజురాబాద్ డివిజన్ పరిధిలోని చివరి ఆయకట్టు వరకు సాగునీరు రైతులకు అందిస్తామని,కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వమని,రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు ఎస్సారెస్పీ పరిధిలో ఉన్నటువంటి రైతులకు జనవరి ఒకటి నుంచి సాగునీరు విడుదల చేస్తామని దానికి సంబంధించిన ప్రణాళికలను అధికారులు రూపొందించారని,ఈ విషయమై ఇప్పటికే అధికారులతో మాట్లాడమని,రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థుల విజ్ఞాన విహార యాత్రల కోసం ఆర్టీసీ వారి స్పెషల్ బస్సులు:...

- హుజూరాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ ఠాగూర్

కబురు న్యూస్, హుజురాబాద్ డిసెంబర్ 19...






ప్రభుత్వ విద్యాసంస్థలు గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు విజ్ఞాన విహార యాత్రలకు మరియు సైన్స్ ఫెయిర్ కార్యక్రమాలకు అతి తక్కువ ఖర్చుతో టీజీస్ ఆర్టీసీ ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉన్నాయి అని సూపర్ లగ్జరీ ఎక్స్ ప్రెస్ పల్లె వెలుగు వంటి బస్సు లు కెపాసిటీ బట్టి వినియోగించుకోవచ్చు. ఇట్టి అవకాశాన్ని ప్రభుత్వ విద్యాసంస్థలు గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు వినియోగం చేసుకోవాలి. ఆర్టీసీ బస్ లో ప్రయాణం సురక్షితం అని హుజూరాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ తెలిపారు.

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్స్: DM:9959225924,STI:9704833971, ఐలయ్య: 7382848235, చరణ్:9177324963

# లేడీస్ క్లబ్ మహిళలకు ఆటల పోటీలు

కబురు న్యూస్, రామగిరి డిసెంబర్ 19





సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక సి.ఎన్.సి.ఓ.ఎ క్లబ్ నందు మహిళలకు నిర్వహించిన ఆటల పోటీలను లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు అలివేణి సుధాకరరావు, విజయలక్ష్మి వెంకటేశ్వర్లు ప్రారంభించారు.వీటిలో భాగంగా మహిళలకు బాల్ ఇన్ ద సర్కిల్, బాంబింగ్ ద సిటీ, రోలింగ్ బాల్ మొదలగు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోటీలలో మహిళలు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొనడం చాలా సంతోషమని,ఇలాంటి పోటీలను సింగరేణి సంస్థ గత కొద్ది సంవత్సరాలుగా నిర్వహిస్తుందని అన్నారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళలకు స్థానిక రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణం నందు ఈనెల 23న సాయంత్రం 6 గంటలకు నిర్వహించనున్న సింగరేణి దినోత్సవ వేడుకల్లో బహుమతులు అందజేయబడునని తెలియజేశారు. సింగరేణి దినోత్సవ వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి హరిణి, లేడీస్ క్లబ్ కమిటి సభ్యులు కోమలి, ప్రసన్న, లావణ్య, సేవా కోఆర్డినేటర్ సుధాకర్, నిర్వాహకులు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పరిపాటి రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

కబురు న్యూస్, వీణవంక, డిసెంబర్ 19.




వీణవంక మండలంలోని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు పరిపాటి రవీందర్ రెడ్డి జన్మదినాన్ని వీణవంక మండల కేంద్రంలో బిఆర్ఎస్వి నాయకులు మ్యడగోని భరత్, రాపర్తి అరవింద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ...వీణవంక మండలంలోని వివిధ గ్రామాల్లో మరియు పోతిరెడ్డిపల్లి గ్రామంలోని ఎంతో మంది నిరుపేద కుటుంబాల విద్యార్థుల ఉన్నత చదువులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా సహాయం చేస్తున్నారు. అని వా రి సేవలను కొనియాడారు.ఆ భగవంతుని ఆశిషులతో నిండు నూరేళ్ల పాటు సల్లగా ఉండాలని మనసారా కోరుకుంటు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు యార కుమార్, అంబాల శ్రావణ్, మిడిదొడ్డి సాయిరామ్, మిడిదొడ్డి సాయికుమార్, రాపర్తి అభిలాష్, రాపర్తి సాయి కృష్ణ ,మిడిదొడ్డి అభిలాష్, రాపర్తి నితిన్, అజయ్,వినయ్,యార అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా దేహద్రోహి....

- నిండు పార్లమెంట్లో అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలు క్షమాపణ చెప్పాలి.
- బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు సంజయ్ కుమార్ డిమాండ్..

కబురు న్యూస్, :శంకరపట్నం డిసెంబర్ 19



దేశ అత్యున్నతమైన నిండు పార్లమెంటులో కేంద్ర హోం శాఖ మంత్రి హోదాలో అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత, భరతరత్న, ఈ దేశంలోని 95% పీడిత ప్రజలకు చైతన్య మూర్తిగా, ప్రపంచ మేధావి అయిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను ఉద్దేశించి కించపరిచే వ్యాఖ్యలు చేసిన వాక్యాలు వెంటనే వెనక్కి తీసుకోవాలని, నిండు పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ కు పేద ప్రజలకు క్షమాపణ చెప్పాలని బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడారు. యావత్తు ప్రపంచ దేశాలు ఆదర్శంగా తీసుకున్న ప్రపంచ మేధావి, అంబేద్కర్ చేసిన సేవలు లేకుంటే ఈనాటి దేశం ఈ విధంగా ఉండేది కాదని, ప్రతి పౌరుడు అభివృద్ధి ,దేశ అభివృద్ధిని కాంక్షించిన బాబాసాహెబ్ ప్రతి పౌరుడికి హక్కులను పొందపరచడం అంబేద్కర్ చేసిన తప్పు, లేదా అంబేద్కర్ పీడిత వర్గాలకు చెందిన వాడు ఈ దేశంలోని అత్యున్నత విద్యావంతుడుగా ఎదగడం తప్పు, అంబేద్కర్ లాంటి మేధావి ఈ ప్రపంచంలో లేదని జ్ఞానానికి చిహ్నంగా, అంబేద్కర్ రచించడం తప్పు, ద ఇండియన్ రూపీ అండ్ ప్రాబ్లం అని పుస్తకాన్ని రాసి, భారతదేశ ఆర్థిక స్థితిగతులను మార్చిన కృషి అంబేద్కర్ తప్పు, రెవెన్యూ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటుకు అంబేద్కర్ చేసిన కృషి తప్పు, ఏం తప్పు చేశాడని అంబేద్కర్ ని సాక్షాత్తు ఈనాటి హోం మంత్రిగా ఉన్న అమిత్ షా నిండు సభలో కించపరుస్తున్నాడో సమాధానం చెప్పాలని, అంబేద్కర్ ని కించరపరచడం వల్ల బిజెపి పార్టీ నైజం బయటపడిందని, మతం ముసుగులో రాజ్యాన్ని ఏలుతూ, మనువాదపు ఛాయల ప్రభుత్వాన్ని నడిపిస్తున్న అహంకార పాలకులు మోడీ ప్రభుత్వమేనని తప్పకుండా రానున్న రోజుల్లో ప్రజలు బుద్ధి చెబుతారని, సంజయ్ కుమార్ హెచ్చరించారు, అమిత్ షా వెంటనే తన అహంకారాన్ని తగ్గించుకొని అంబేద్కర్ ప్రతిమ కాళ్లకు నమస్కారం చేసి క్షమాపణ చెప్పాలని కోరారు, గతంలో అమిత్ షా కు నాయకుడైన మోడీ అంబేద్కర్ ప్రతిమ కాళ్లకు నమస్కారం చేసిన ఘటన మర్చిపోయారా అని అన్నారు.పేద ప్రజల మనోభావాలతో దెబ్బతీసిన అమిత్ షా దేశద్రోహి అని, అమిత్ షా ను జైల్లో పెట్టాలని డిమాండ్ చేశారు.

# బిజెపి పార్టీ పటిష్టతకు కలిసికట్టుగా కృషి చేయాలి..

- శంకరపట్నం మండలంలో పలు గ్రామాల బిజేపి బూత్ అధ్యక్షుల ఎన్నిక...
- పార్టీ ఎన్నికల అధికారి రాజేందర్...

కబురు న్యూస్, శంకరపట్నం డిసెంబర్ 19







కేంద్రంలోని బిజెపి పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ నాయకులు బూత్ అధ్యక్షులు శక్తి కేంద్రం ఇంచార్జీలు కార్యకర్తలు కృషి చేయాలని బిజెపి పార్టీ ఎన్నికల అధికారి ఆకుల రాజేందర్ పిలుపునిచ్చారు. శంకరపట్నం మండలంలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఎనుగుల అనిల్ ఆధ్వర్యంలో పలు గ్రామాల్లో బూత్ అధ్యక్షుల ఎన్నికలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన రాజేందర్ మాట్లాడుతూ. కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వము ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అండ్ దండలతో ప్రజల్లోకి తీసుకెళ్లి బిజెపి పార్టీ పటిష్టతకు కార్యకర్తలు, నాయకులు, బూత్ అధ్యక్షులు శక్తి కేంద్రం ఇన్చార్జులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. శంకరపట్నం మండలంలోని కేశవపట్నం గ్రామంలోని 107వ బూత్ అధ్యక్షుడిగా బొజ్జ కూమార్,112వ బూత్ అధ్యక్షుడిగా నాగవెల్లి జగదీష్, మొలంగూర్ 115 వ బూత్ అధ్యక్షుడిగా దాసారపు తిరుపతి,117 వ బూత్ అధ్యక్షుడిగా పొద్దుటూరి వెంకన్న, గద్దపాక,126 వ బూత్ అధ్యక్షుడిగా రెడ్డి రమణారెడ్డి, 127 వ అధ్యక్షుడిగా జంగ సతీష్ లను ఏకగ్రీవంగా సమావేశంలో ఎన్నుకున్నట్లు రాజేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు జంగ జైపాల్, మండల ప్రధాన కార్యదర్శి దాసారపు నరెందర్, శక్తి కేంద్ర ఇన్చార్జులు దొంగల రాములు, రాసమల్ల శ్రీనివాస్ నాయకులు బొజ్జ సాయిప్రకాష్, బోడ తిరుపతి, తోట అనీల్ లతో పాటు ఆయా గ్రామాల బిజేపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వంలో దళితులకు తీరని అన్యాయం...

- దళితుల భూములు తిరిగి ఇచ్చేయాలి...
- శాసనసభలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

కబురు న్యూస్, :శంకరపట్నం డిసెంబర్ 19



గత ప్రభుత్వములో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దళితులకు తీరని అన్యాయం చేస్తూ,హరితహారం, క్రీడా ప్రాంగణాలు, స్మశాన వాటికల కోసం తీసుకున్న దళితుల భూములను తిరిగి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం శాసనసభ సమావేశాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేసి,గతంలో ప్రభుత్వం దళితులకు ఇచ్చిన అసైన్డ్ భూములను హరితహారం, క్రీడా ప్రాంగణాలు, స్మశాన వాటికల నిర్మాణాల పేరిట తీసుకున్నారని,వాటన్నింటిని దళితులకు తిరిగి భూములు దళిత కుటుంబాలకు అందజేసి ప్రభుత్వం అండగా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శాసనసభలో కోరారు. ఇచ్చిన భూములను ప్రజా అవసరాల పేరిట తిరిగి తీసుకోవడం వల్ల దళితులకు అన్యాయం జరిగిందని, పేద దళిత కుటుంబాలకు, ఆ భూములను తిరిగి ఇవ్వడం ద్వారా న్యాయం జరుగుతుందని, ఈ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సభలో కోరారు.మానకొండూర్ నియోజకవర్గంలోని గన్నేరువరం మండలం చొక్కారావుపల్లిలో కొంతమంది రైతులకు సంబంధించిన పట్టా భూముల విషయంలో ధరణిలో జరిగిన తప్పిదాన్ని సవరించాలని, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రభుత్వానికి విన్నవించారు. చొక్కారావుపల్లెలో కొంత మంది రైతులు 1958 నుంచి పట్టా భూములు కలిగి ఉన్నారని, సర్వే నెంబర్ లో 163 ఎకరాల పట్టా భూములు కాగా, ధరణిలో 153 ఎకరాలను ప్రొహిబిటెట్ గా చూపించిన విషయాన్ని సభా దృష్టికి తీసుకు వచ్చారు. ధరణిలో దొర్లిన తప్పిదం వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారని, అవసరాల నిమిత్తం ఆ భూములను విక్రయించలేకపోతున్నారన్నారు.ఈ సమస్యను పరిష్కరించాలని గత ప్రభుత్వానికి అనేక పర్యాయాలు విజ్ఞప్తి చేసిన ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ధరణిలో దొర్లిన తప్పిదాలను వెంటనే సవరించి, చొక్కారావుపల్లె రైతులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే సత్యనారాయణ రెవెన్యూశాఖామంత్రిని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా తీసుకు వస్తున్న భూమాత ను ధరణి మాదిరి కాకుండా చూడాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి కోరారు.

# విద్యార్థలకు షీ టీం పై అవగాహన సదస్సు

కబురు న్యూస్, రామగిరి డిసెంబర్ 19.



రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షి టీం ఇంచార్జ్ మల్లన్న ఆధ్వర్యంలో రామగిరి మండల్ బేగంపేట్ గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థలకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని, ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు, లోన్ యాప్స్ గురవుతున్నారని వాటి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. మరియు ఆకతాయిల నుండి ఎలా రక్షణగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షి టీం సభ్యుడు సురేష్, భరోసా టీమ్, హెడ్ మాస్టర్ యం. రాంకిషనరావు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వరి కోయలను కాల్చవద్దు... పంట పొలాలోనే కలియ దున్నాలి...



**- జిల్లా వ్యవసాయ అధికారి జె భాగ్యలక్ష్మి..**

కబురు న్యూస్, వీణవంక, డిసెంబర్ 19.
వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి జె భాగ్యలక్ష్మి కొయ్యలు కాల్చడం వలన కలిగే నష్టాలను రైతులకు అవగాహన కల్పించారు. కొయ్యలు కాల్చడం వల్ల పంటలకు మేలు చేసే కీటకాలు, వానపాములు నశించి భూసారం దెబ్బతిని పంట దిగుబడి తగ్గుతుంది. వరి కొయ్యలు కాల్చడం వల్ల కొన్నిసార్లు ప్రమాదాలు జరిగి ఆస్తి,ప్రాణనష్టాలు సంభవిస్తాయని,పంటలు పొలాల పక్కన ఉన్న రైతులు బోరు మోటార్లు, వైరులు కాలిపోయి వివాదాలకు దారితీస్తాయి. వరికొయ్యలు దగ్ధమైతే నేలలోని సేంద్రీయ కర్బనం, గా మారి వాతావరణ ఉష్ణోగ్రతలు పెరగడానికి కారణమవుతాయని,వరి కొయ్యలు కలి దున్నడం ద్వారా పోషకాలు నెలకు చేరి పంట అవశేషాలు. వ్యర్థాలు కంపోస్ట్ ఎరువుగా మారుతుంది. కొయ్యలను కలియదున్నిన తరువాత ఎకర పొలంలో 50 కిలోల సూపర్ ఫ్లాఫ్ఫేట్ వేస్తే మిగిలిన వరికొయ్యలు తొందరగా కుళ్లిన తరువాత వేసే పంటలకు పోషకాలు కూడా అందుతాయి. అలా కాకుండా డికంపోజర్ చల్లుకొని వరి కొయ్యను కలియ దున్నుకోవడం వలన వరి కొయలు తొందరగా మురిగి పోవడం జరుగుతుందని, కెవికె జమ్మికుంట వారి ఆధ్వర్యంలో రోటరీ మల్చర్ యంత్రం ద్వారా వరి కొయలను చిన్న చిన్న ముక్కలుగా మల్చింగ్ చేయడం ద్వారా వరి కొయ తొందరగా మురిగిపోయే అవకాశం ఉన్నది. రైతు సోదరులు పై పద్ధతుల వరికొయ కాల్చకుండా కలియ దున్నుకోవాలన్నా రు . ఈ కార్యక్రమంలో ఎ.వో గణేష్ , ఏఈఓ రాకేష్,రైతులు పాల్గొన్నారు.

# శ్రీ మత్స్య గిరేంద్ర స్వామి హుండీ లెక్కింపు....



**- ఆదాయం 1,44 14 4...చైర్మన్ మల్లారెడ్డి...**

కబురు న్యూస్, :శంకరపట్నం డిసెంబర్ 19
శ్రీ మత్స్య గిరింద్ర స్వామి హుండీ లక్కింపు గురువారం నిర్వహించినట్లు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఉప్పు గళ్ళ మల్లారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడారు కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలం కొత్తగట్టుగుట్టపై గల కలియుగ ఆరాధ్య దైవం, దశ అవతారాల్లోని ఒక అవతారమైన శ్రీ మత్స్య గిరింద్ స్వామి దేవస్థానం హుండీ లెక్కింపును, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల, ధర్మకర్తల ఆధ్వర్యంలో 8 మాసాల హుండీ లెక్కింపు నిర్వహించగా స్వామివారికి భక్తుల నుండి హుండీల ద్వారా వచ్చిన ఆదాయం 1, లక్ష44 వేల144 రూపాయలు ఆదాయం 8 మాసాల్లో భక్తుల నుండి సమకూరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకులు పి.సత్యనారాయణ, ఈవో కె సుధాకర్, ధర్మకర్తల మండలి సభ్యులు గరిగే ప్రభాకర్, ముకిరాల కళింగరావు, కొయ్యడ నిర్మల, కేశవేణి ఐలయ్య, తీగల కుమార్ స్వామి గౌడ్, ఆలయ ప్రధాన అర్చకులు ఆలయ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పి ఎఫ్, ఈఎస్ఐ ప్రతి కార్మికుని హక్కు..







**- అధికారుల నిర్లక్ష్యంతోనే కార్మికులకు సమస్యలు...**
**- బి ఎం ఎస్ జాతీయ కార్యదర్శి రాధాకృష్ణన్ ..**

కబురు న్యూస్, శంకరపట్నం డిసెంబర్, 19
కార్మికుడికి కనీస వేతనం, పిఎఫ్, ఈఎస్ఐ ప్రధాన హక్కు లాంటివని భారతీయ మజ్దూర్ సంఘ్ జాతీయ కార్యదర్శి రాధాకృష్ణన్ అన్నారు.కార్మిక సంపర్క్ అభియాన్ లో భాగంగా రాధాకృష్ణన్ రెండు రోజులుగా కరీంనగర్ జిల్లాలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని అనేక ప్రాంతాల్లో అడ్డా కార్మికులు, స్ట్రీట్ వెండర్స్, హ్యాండ్లూమ్ వర్కర్స్, బేకరీ వర్కర్స్, షాపింగ్ మాల్స్ లో ఉద్యోగులు, పాఠశాలలో నాన్ టీచింగ్ స్టాఫ్ తోపాటు బీడి కార్మికుల సమస్యలను బిఎంఎస్ నేతలు అడిగి తెలుసుకున్నారు. పిఎఫ్ , ఈఎస్ఐ సమస్యలను కార్మికులు ఈ సందర్భంగా బి.ఎం.ఎస్ నేతల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా రాధాకృష్ణన్, పప్పుల సురేష్ లు మాట్లాడుతూ కార్మికుల సమస్యలకు ప్రధాన కారణం యాజమాన్యాలకు అధికారులు ఇచ్చే అలసత్వం, వారి నిర్లక్ష్య ఫలితమే అన్నారు. స్ట్రీట్ వెండర్స్ కు అమ్మకాలు జరుపుకునేందుకు వీలుగా అనువైన ప్రదేశాలు చూపించకుండా, ట్రాఫిక్ ఆంక్షల పేరుతో వారిని వేధింపులకు గురి చేయవద్దన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్, నాయకులు రేణిగుంట శంకర్, నక్క అరుణ్, రమణయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు



కబురు న్యూస్, రామగిరి డిసెంబర్ 19
సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జి.యం. కార్యాలయం నందు రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులకు నిర్వహించిన ఆటల పోటీలను ఎస్వోటుజియం గుంజపడుగు రఘుపతి ప్రారంభించారు. వీటిలో భాగంగా మహిళా ఉద్యోగులకు బాల్ ఇన్ ద సర్కిల్, బాంబింగ్ ద సిటీ, రోలింగ్ ది బాల్ మొదలగు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి పోటీలను సింగరేణి సంస్థ గత కొద్ది సంవత్సరాలుగా నిర్వహిస్తుందని అన్నారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళా ఉద్యోగులకు ఈనెల 23న సాయంత్రం 6 గంటలకు స్థానిక రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణం నందు నిర్వహించనున్న సింగరేణి దినోత్సవ వేడుకల్లో బహుమతులు అందజేయబడునని తెలియజేశారు. సింగరేణి దినోత్సవ వేడుకల్లో కుటుంబ సమేతంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ యం.రామ్మోహన్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డిపియం గుర్రం శ్రీహరి, సేవా కోఆర్డినేటర్ సుధాకర్, నిర్వాహకులు నరసింహ రెడ్డి, నాగరాజు, రవి, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ నామస్మరణ తప్పేమిటి..



**- అమిత్ షా అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి..**
**- అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు సుధీర్**

కబురు న్యూస్: శంకరపట్నం డిసెంబర్ 19
కేంద్ర హోం శాఖ మంత్రి నిండు పార్లమెంటులో ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనుకకు తీసుకోవాలని ,అమిత్ షా వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల శాఖ అధ్యక్షుడు ఎల్కపల్లి సుధీర్ డిమాండ్ చేశారు. తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి గురువారం పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర్ మాట్లాడారు.బుధవారం నిండు పార్లమెంట్ లో కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ శంకరపట్నం మండల కేంద్రంలోని కేశవపట్నం లోని అంబేద్కర్ విగ్రహానికి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగిందని , అంబేద్కర్ అంబేద్కర్ అనడం ఒక వ్యసనం అయిందని, అంబేద్కర్ ను స్మరించినట్లు దైవాన్ని స్మరిస్తే స్వర్గలోకం పొందుతారని హేళన చేసి మాట్లాడడం అవివేకమని, అంబేద్కర్ ప్రపంచ దేశాలకే ఆదర్శప్రాయుడని, ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అ భారత రాజ్యాంగాన్ని రచించడంలో అహర్నిశలు కృషి చేసి 2 సంవత్సరాల 11నెలల 18 రోజులు వివిధ దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి భారత దేశ ఆర్థిక సామాజిక సాంస్కృతిక స్థితిగతులకు అనుగుణంగా మన రాజ్యాంగాన్ని మన భారత దేశానికి అందించిన గొప్ప మహనీయుడు అంబేద్కర్ నామస్మరణ చేయడం తప్పేమిటని సుధీర్ ప్రశ్నించారు.అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అనుసరించి దేశ పాలన కొనసాగుతుందని, గుర్తు చేశారు. అమిత్ షా చేసిన వాక్యాలను వెనక్కి తీసుకోవాలని సుదీర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జరిగే ప్రభాకర్, కొరిమి వెంకటస్వామి, కత్తెరమళ్ళ కిరణ్, లక్ష్మయ్య, బూర్ల మొగిలి, అంబేద్కర్ వాదులు,మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కీర్తిశేషులు ఎలువాక లక్ష్మి పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



కబురు న్యూస్,: రామగిరి ప్రతినిధి, డిసెంబర్ 19.
రామగిరి మండలంలోని రాజాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలువాక సంపత్ కుమార్ తల్లి అనారోగ్యంతో మృతి చెందగా వారి చిత్రపటానికి, పువ్వులు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసిన పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ ముస్త్యాల శ్రీనివాస్, బర్ల శ్రీనివాస్ ముదిరాజ్, అరేల్లి కొమరయ్య గౌడ్, కాటం సత్యం, కలవేన శ్రీకాంత్ ముదిరాజ్, పుల్లెల సతీష్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మినీ స్టేడియం మంజూరుకు కృషి..








**- లైబ్రరీని సెంట్రల్ లైబ్రరీగా మారుస్తా..**
**- వేములవాడ పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి..**

కబురు న్యూస్: శంకరపట్నం డిసెంబర్, 19
దక్షిణ కాశిగా పేరుగాంచిన వేములవాడలో మినీ స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తానని కరీంనగర్ -ఆదిలాబాద్ -నిజామాబాద్ -మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి,అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. గురువారం వేములవాడ పట్టణంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.అంతకుముందు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి పట్టణంలోని తెలంగాణ తల్లికి పూలమాల వేసి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని లైబ్రరీ ని బలోపేతం చేస్తూ సెంట్రల్ లైబ్రరీగా మార్చుతానని వెల్లడించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ రూపకల్పనలో ముందుంటానని తెలిపారు. చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి ఉన్నట్లయితే యువత ప్రయోజకులవుతారని పేర్కొన్నారు. ఉమ్మడి 4 జిల్లాల పరిధిలో గత మూడు నెలలుగా పర్యటిస్తున్నానని,ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ రంగ సంస్థలలో 80% ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయనే విషయం దృష్టికి వచ్చిందని, వాటి భర్తీకి కృషి చేస్తానని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో లో ప్రవేశపెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని అన్నారు.. ప్రతి మండల కేంద్రంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు బాసటగా నిలుస్తానని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగాలు రాకపోవచ్చు. నిరుద్యోగ యువత కోసం ఉపాధి అవకాశాలు కల్పిస్తానని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలంలో అనేక ఉద్యోగాలు కల్పించిందని గుర్తు చేశారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్నట్లు వెల్లడించారు. బీఈడీ, డిఈడ్ యువతీ, యువకులకు తన సొంత నిధులతో నిపుణులైన అధ్యాపకులచే టెట్ కోచింగ్ అందిస్తున్నట్లు వెల్లడించారు. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఓటర్ నమోదు ప్రక్రియలో ముందున్నయువత. ఓటింగ్ శాతం పెంచే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు కేశిపెద్ది శ్రీధర్ రాజు, దొగ్గలి శ్రీధర్, పరుశురాం, జితేందర్ రెడ్డి, శ్యాంసుందర్ , వి సతీష్ కుమార్, బాలచందర్, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

# డబ్ల్యూపిఎస్ అండ్ జిఏ ఆధ్వర్యంలో జరిగిన కంపెనీ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్





కబురు న్యూస్: రామగిరి, డిసెంబర్ 19.
డబ్ల్యూపిఎస్ అండ్ జిఏ బెల్లంపల్లి గోలేటి వారి ఆధ్వర్యంలో జరిగిన కంపెనీ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ లో ఆర్జీ 1&2 జట్టు దాదాపు18 సంవత్సరాల తర్వాత ఫైనల్ చేరుకొని శ్రీరాంపూర్ తో జరిగిన హోరాహోరీ మ్యాచ్లో చివరి వరకు పోరాడి ఒక్క పరుగు తేడాతో సెకండ్ ప్రైజ్ ని సొంతం చేసుకుంది. టీం కెప్టెన్ జాడి ఆంజనేయులు మరియు టీం నీ ఆర్ జీ 1 జీఎం లలిత్ కుమార్ మరియు ఆర్జీ 2 జి ఎం బండి వెంకటయ్య అభినందించి, వచ్చే సంవత్సరం మొదటి స్థానం పొందేలా ఆశీస్సులు అందించారు. జట్టుకు ఆర్జీ1 స్పోర్ట్స్ సూపర్వైజర్ హెచ్ రమేష్, ఆర్జీ 2 స్పోర్ట్స్ సూపర్వైజర్ నరేందర్ రెడ్డి, టీం మేనేజర్ కోకిరాల శ్రీనివాసరావు మరియు సహాయకుడు కిషోర్ తమ శుభాకాంక్షలు తెలిపారు..

# ఆసీస్ మీడియాపై కోహ్లీ గుస్సా



కబురు క్రీడలు, డిసెంబర్ 19:
ఆస్ట్రేలియన్ మీడియాతో భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ గొడవ పడ్డాడు. మెల్ బర్న్ ఎయిర్‌పోర్టులో ఈ ఘటన చోటు చేసుకుంది. ఒక్కసారిగా విలేకరులపై కోపానికి వచ్చిన కోహ్లీ.. తర్వాత జరిగింది తెలుసుకుని కూలయ్యాడు. నిజానికి బ్రిస్బేన్‌లో మూడో టెస్టు జరిగిన తర్వాత టీమిండియా నాలుగో టెస్టు వేదికైన మెల్ బోర్న్‌లోని ఎయిర్‌పోర్టుకు చేరుకుంది. ఈ క్రమంలో ఎయిర్‌పోర్టు ప్రాంగణంలో ఆసీస్ పేసర్ స్కాట్ బోలాండ్‌ను అప్పటికే ఆసీస్ మీడియా ఇంటర్వ్యూ చేస్తోంది. ఎప్పుడైతే కోహ్లీ తన కుటుంబంతో ఎయిర్‌పోర్టులోకి వచ్చాడో ఆసీస్ మీడియా ఫోకస్ అంతా కోహ్లీ ఫ్యామిలీపైకి షిఫ్టయ్యింది. ఇది గమనించిన కోహ్లీ.. మీడియా పర్సన్ వద్దకొచ్చి మాటల యుద్ధానికి దిగాడు. స్టార్ క్రికెటర్ అయిన కారణంగా ఇప్పటికే భారత్‌తో సహా కొన్ని దేశాల్లో కోహ్లీ ప్రైవసీ అన్నది లేకుండా పోతోంది. చాలాచోట్ల తను ఎంటరైన వెంటనే కెమేరాలను క్లిక్ మనిపిస్తూ గుమిగూడటం సహజంగా మారింది. దీంతో తన కుటుంబ సభ్యులు ముఖ్యంగా తన పిల్లలైన వామిక, అకాయ్‌లకు ప్రైవసీ కల్పించాలనే ఉద్దేశంతో వాళ్ల ఫొటోలు బయటకు రాకుండా కోహ్లీ జాగ్రత్తలు తీసుకుంటున్నాడు. వాళ్లతో ఫొటోలను సోషల్ మీడియాలో పంచుకున్నప్పటికీ, ఫేసులను కవర్ చేస్తూ కేర్ తీసుకుంటున్నాడు. అయితే ఎన్నిసార్లు జాగ్రత్త వహించినా, తన అనుమతి లేకుండా పిల్లల ఫొటోలు మీడియాలో తీసుకోవడంపై కోహ్లీకి అభ్యంతరం ఉంది. ఈ నేపథ్యంలో మెల్ బోర్న్ ఎయిర్‌పోర్టులో మీడియాపై కోహ్లీ గుస్సాకి వచ్చినట్లు తెలుస్తోంది. అయితే మీడియా దగ్గరున్న ఫుటేజీని పరిశీలించిన తర్వాత కోహ్లీ కూలయ్యాడని తెలుస్తోంది. అయితే ఈ ఘటనలో మీడియా తన పిల్లల ఫొటోలు తీసుకోలేదని కోహ్లీ.. ఫుటేజీని పరిశీలించిన తర్వాత నిర్ణయానికొచ్చాడు. ఆ తర్వాత అక్కడున్న మీడియా వాళ్లకు షేక్ హ్యాండిచ్చి వివాదానికి ముగింపు పలికాడు. ప్రస్తుతం ఈ వివాదం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయింది. వివాదానికి సంబంధించిన ఫుటేజీని సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మరోవైపు ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఐదు టెస్టుల సిరీస్‌లో కోహ్లీ అంతంతమాత్రంగానే రాణిస్తున్నాడు. ఇప్పటివరకు మూడు టెస్టులాడిన ఈ వెటరన్.. ఐదు ఇన్నింగ్స్‌లో ఒక్క సెంచరీ మాత్రమే సాధించగా, మిగతా నాలుగు ఇన్నింగ్స్‌లో విఫలమయ్యాడు. అంతకుముందు కూడా కివీస్ సిరీస్‌లో తేలిపోయాడు. దీంతో మిగతా రెండు టెస్టుల్లో సత్తా చాటాలనే ఒత్తిడి కోహ్లీపై ఉంది. ముఖ్యంగా తనను ఇబ్బంది పెడుతున్న ఆఫ్ స్టంప్ బలహీనతను అధిగమనించాలని మాజీలు కూడా కోహ్లీకి సూచిస్తున్నారు. ఇక నాలుగో టెస్టుకు దాదాపు వారం రోజుల గ్యాప్ వచ్చిన క్రమంలో మరింత బాగా ఫోకస్ పెంచి సత్తా చాటాలని కోహ్లీ భావిస్తున్నాడు. ఐదు టెస్టుల బోర్డర్ - గావస్కర్ ట్రోఫీ సిరీస్‌లో తొలి మ్యాచ్‌ను 295 పరుగులతో భారత్ కైవసం చేసుకోగా, రెండోటెస్టును పది వికెట్లతో ఆసీస్ నెగ్గింది. వర్షం కారణంగా మూడో టెస్టు డ్రాగా ముగిసింది. దీంతో సిరీస్‌లో 1-1తో ఇరుజట్లు సమంగా ఉన్నాయి. ఈనెల 26 నుంచి మెల్ బోర్న్‌లో నాలుగోదైన బాక్సింగ్ డే టెస్టు జరుగుతుంది.



# భారత్-పాకిస్థాన్ మధ్య జరిగే మ్యాచ్‌లన్నీ తటస్థ వేదికలపైనే..

## ఛాంపియన్స్ ట్రోఫీ 2025 నిర్వహణపై ఐసీసీ కీలక ప్రకటన

కబురు క్రీడలు, డిసెంబర్ 19:

ఛాంపియన్స్ ట్రోఫీ 2025 నిర్వహణకు సంబంధించి అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) కీలక ప్రకటన చేసింది. అప్‌కమింగ్(2024-2027) ఐసీసీ టోర్నీల్లో భారత్-పాకిస్థాన్ మధ్య జరిగే మ్యాచ్‌లన్నీ తటస్థ వేదికగానే జరుగుతాయని పేర్కొంది. పాకిస్థాన్ వేదికగా ఫిబ్రవరి నుంచి ప్రారంభమయ్యే ఛాంపియన్స్ ట్రోఫీతోనే ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. భారత్ వేదికగా జరిగే మహిళల వన్డే ప్రపంచకప్ 2025, పురుషుల టీ20 ప్రపంచకప్ 2026లో పాకిస్థాన్ మ్యాచ్‌లు తటస్థ వేదికగా జరుగుతాయని పేర్కొంది. హైబ్రిడ్ మోడల్‌కు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) అంగీకరించినందుకు ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్ 2028 ఆతిథ్య హక్కులను రివార్డ్‌గా ఇచ్చినట్లు తెలిపింది. 2029-2031 మధ్య జరిగే ఐసీసీ మహిళల టోర్నీని ఆస్ట్రేలియా నిర్వహిస్తుందని పేర్కొంది . పాకిస్థాన్ వేదికగా జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ 2025 షెడ్యూల్‌ను అతి త్వరలో వెల్లడిస్తామని తెలిపింది. 2017లో చివరిసారిగా ఛాంపియన్స్ ట్రోఫీ జరగ్గా.. ఫైనల్లో భారత్‌ను ఓడించి పాకిస్థాన్ విజేతగా నిలిచింది. ఈ టోర్నీలో భారత్, పాకిస్థాన్‌తో పాటు మొత్తం 8 జట్లు బరిలోకి దిగనున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి సంబంధించిన తటస్థ వేదిక ఏంటో ఐసీసీ వెల్లడించలేదు.దుబాయ్ వేదికగానే భారత్ మ్యాచ్‌లు జరిగే అవకాశం ఉంది. వాస్తవానికి ఈ షెడ్యూల్‌ను ఇప్పటికే ప్రకటించాల్సి ఉంది. కానీ భారత్, పాకిస్థాన్ క్రికెట్ బోర్డుల మధ్య నెలకొన్న విభేదాల కారణంగా ఐసీసీ వాయిదా వేసింది. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం తమ జట్టును పాకిస్థాన్‌కు పంపించలేమని, తమ మ్యాచ్‌లను తటస్థ వేదికగా నిర్వహించాలని బీసీసీఐ.. ఐసీసీని కోరింది.తమ ఆటగాళ్ల భద్రతే తమకు ముఖ్యమని స్పష్టం చేసింది. మరోవైపు హైబ్రిడ్ మోడల్‌లో టోర్నీ నిర్వహించేందుకు మొదట్లో పీసీబీ అంగీకరించలేదు. తమకు తీవ్ర నష్టం జరుగుతోందని వాదించింది. కానీ ఐసీసీ గట్టిగా వాదించడంతో తమకు నష్ట పరిహారంతో పాటు భారత్ వేదికగా జరిగే టోర్నీల్లో తమ మ్యాచ్‌లను తటస్థ వేదికగా నిర్వహించాలని డిమాండ్ చేసింది. ఈ డిమాండ్‌కు భారత్ అంగీకరించలేదు. కానీ సుదీర్ఘ చర్చలు, సమావేశాల అనంతరం ఐసీసీ తుది నిర్ణయం తీసుకుంది.

# వన్డేల్లో భారత్ కి ఈ ఏడాది అస్సలు కలిసి రాలేదు

కబురు క్రీడలు, డిసెంబర్ 19:
గతేడాది వన్డే ప్రపంచకప్ లో భారత్ డామినేషన్ ఎలా ఉందో చూశాం. సొంతగడ్డపై జరిగిన ఈ మెగాటోర్నీలో లీగ్ దశ, సెమీస్ తో సహా ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా ఫైనల్ కు చేరిపోయింది. ఫైనల్లో ఓడిపోయింది, అది వేరే సంగతి అనుకోండి. అయితే ఈ ఏడాది మాత్రం వన్డేల్లో భారత్ కు అస్సలు కలిసి రాలేదు. 1979 తర్వాత ఒక్క వన్డే మ్యాచ్ కూడా గెలవకుండా సంవత్సరాన్ని ముగించడం భారత్ కు ఇది తొలిసారి కావడం విశేషం. 1979 కంటే ముందు 1974, 76లలో కూడా ఒక్క సింగిల్ మ్యాచ్ గెలవకుండా ఉంది. కానీ 79 తర్వాత దాదాపు 45 సంవత్సరాల తర్వాత ఇలా జరగడం భారత అభిమానులకు నిరాశకు గురి చేసింది. నిజానికి ఈ ఏడాది భారత్ అసలు వన్డేలు ఎక్కువగా ఆడలేదు. కేవలం ఒక్క జట్టుతో అది మూడు మ్యాచ్ ల వన్డే సిరీస్ మాత్రమే ఆడింది. ఈ ఏడాది సెకండ్ హాఫ్ లో లంక పర్యటనకు వెళ్లిన భారత్ అక్కడ మూడేసి టీ20ల, వన్డేల సిరీస్ ను ఆడింది. అయితే టీ20 సిరీస్ ని కంఫర్టబుల్ గా గెలుచుకున్న భారత్ , వన్డేలలో మాత్రం తేలిపోయింది. కోచ్ గా గౌతం గంభీర్ కిదే తొలి వన్డే సిరిస్ అసైన్మెంట్. కొలంబోలో జరిగిన మ్యాచ్ ను భారత్ టై చేసుకుంది. ఒక దశలో 14 బంతుల్లో 1 పరుగు చేస్తే గెలుస్తుందనే స్థితిలో ఆలౌట్ అయ్యింది. దీంతో మ్యాచ్ టై అయిపోయింది.ఆ తర్వాత రెండు వన్డేల్లోనూ భారత్ తేలిపోయింది. కోచ్ సనత్ జయసూర్య సారథ్యంలో సొంతగడ్డ అనుకూలతను బాగా వంటబట్టించుకున్న లంక.. భారత్ ను మట్టికరిపించి సిరీస్ ను కైవసం చేసుకుంది. రెండో వన్డేలో 32 పరుగులతో ఓడిన టీమిండియా.. మూడో వన్డేలోనైతే 110 పరుగులతో ఘోరంగా ఓడిపోయింది. దీంతో 1997 తర్వాత లంక చేతిలో వన్డే సిరీస్ కోల్పోయిన బ్యాడ్ నేమ్ మూటగట్టుకుంది. సొంతగడ్డపై టెస్టు సిరీస్ కోల్పోకుండా రికార్డు మెయింటేన్ చేసిన భారత్ జోరుకు ఈ ఏడాదే కళ్లెం పడింది. అండర్ డాగ్స్ గా బరిలోకి దిగిన కివీస్.. మూడు మ్యాచ్ ల టెస్టు సిరీస్ ను 3-0తో కైవసం చేసుకుంది. దాదాపు 12 సంవత్సరాల తర్వాత సొంతగడ్డపై భారత్.. టెస్టు సిరీస్ ఓడిపోయింది. ఇది కూడా భారత అభిమానులను కలిచి వేసింది. అయితే టీ20లో మాత్రం అద్భుతాలు చేసింది. 2007 తర్వాత టీ20 ప్రపంచకప్పు భారత్ సాధించింది. దాదాపు 17 సంవత్సరాల తర్వాత కప్పును సాధించి, ఈ కప్పును గెలుపొందిన రెండో జట్టుగా వెస్టిండీస్, ఇంగ్లాండ్ సరసన చేరింది. అయతే టీ20ల నుంచి రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించి ఫ్యాన్స్ కు షాకిచ్చారు. ఏదేమైనా 2024 క్రికెట్లో భారత అభిమానులకు ఉగాది పచ్చడిలా తీపి, చేదు కలయికగా మారిందనడంలో ఎలాంటి సందేహం లేదు.



# 'బలగం' మొగిలయ్య కన్నుమూత



కబురు సినిమా డిసెంబర్ 19..
'బలగం' సినిమాతో ఎంతో గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ జానపద కళాకారుడు మొగిలయ్య (67) కన్నుమూశారు . గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. వరంగల్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంతో తెరకెక్కిన బలగం సినిమా క్లైమాక్స్‌లో మొగిలయ్య భావోద్వేగభరితమైన పాట పాడి ప్రేక్షకుల హృదయాలను హత్తుకున్నారు. ఈ సినిమా మంచి విజయం సాధించడంతో ఆయనకు గుర్తింపు వచ్చింది. కొన్ని రోజులుగా మొగిలయ్య కిడ్నీ, గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. మొగిలయ్య చికిత్స కోసం ప్రముఖ నటుడు చిరంజీవి, బలగం దర్శకుడు వేణు ఆర్థికసాయం చేశారు. ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు వరంగల్‌లోని సంరక్ష ఆస్పత్రికి ఆయన్ను తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ నేడు కన్నుమూశారు .ఇటీవల మొగిలయ్య కుటుంబానికి తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ రూ.లక్ష ఆర్థికసాయం చేశారు. పొన్నం సత్తయ్య అవార్డు అందుకున్న మొగిలయ్య దంపతులకు ఇల్లు నిర్మిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. మొగిలయ్య మరణంతో ఆయన స్వగ్రామం దుగ్గొండిలో విషాదఛాయలు అలుముకున్నాయి. 'బలగం' దర్శక నిర్మాతలు వేణు, దిల్ రాజు సంతాపం వ్యక్తం చేశారు.

# అది 'ది రాజాసాబ్' లీక్డ్ ఫొటో కాదు



కబురు సినిమా డిసెంబర్ 19..
సోషల్‌మీడియాలో వైరల్‌గా మారిన తన ఫొటోని ఉద్దేశించి స్పష్టత ఇచ్చారు నటి నిధి అగర్వాల్ . అది 'ది రాజా సాబ్' చిత్రానికి సంబంధించిన లీక్డ్ ఫొటో అంటూ జరుగుతోన్న ప్రచారంపై ఆమె క్లారిటీ ఇచ్చారు. ఆ ఫొటోకు, ఈ చిత్రానికి ఎలాంటి సంబంధం లేదన్నారు. "అది 'ది రాజా సాబ్' లీక్డ్ ఫొటో కాదు. ఇటీవల నేను చేసిన ఒక యాడ్ షూట్ ఫొటో ఇది. సినిమాకు సంబంధించిన అప్‌డేట్‌లను త్వరలోనే మీకు ఇస్తాం. నన్ను నమ్మండి. మీ ఎదురుచూపులకు తగిన విలువ లభిస్తుంది" అని ఆమె పేర్కొన్నారు.ప్రభాస్ హీరోగా మారుతి తెరకెక్కిస్తోన్న చిత్రం 'ది రాజా సాబ్'. హారర్, రొమాంటిక్ కామెడీ నేపథ్యంతో రూపొందుతున్న ఈ సినిమాలో మాళవికా మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్లు. ఇందులో ప్రభాస్ ఇప్పటివరకూ పోషించని రెండు భిన్న కోణాలున్న పాత్రలో సందడి చేయనున్నారు. 2025 ఏప్రిల్ 10న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమా విజువల్స్‌ను ఇటీవల నిర్మాత భూషణ్‌కుమార్ చూశారు. కొన్ని రోజుల క్రితం ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ది రాజాసాబ్'లోని కొన్ని సీన్స్.. హాలీవుడ్ మూవీ 'హ్యారీపోటర్'ను తలపించేలా ఉన్నాయంటూ సినిమాపై ఆసక్తి పెరిగేలా చేశారు. 'ది రాజా సాబ్'తోపాటు 'హరి హర వీరమల్లు' కోసం నిధి అగర్వాల్ వర్క్ చేస్తున్నారు. ఈ రెండు చిత్రాల్లో భాగం కావడం ఆనందంగా ఉందని ఇటీవల ఆమె ఓ ఇంటర్వ్యూలో చెప్పారు.

# డబ్బింగ్ చెప్పడం అద్భుతమైన అనుభవం..

## ముఫాసా రిలీజ్ కి ముందు మహేష్ ఇంట్రెస్టింగ్ ట్వీట్

కబురు సినిమా డిసెంబర్ 19..
ది లయన్ కింగ్ మూవీకి సూపర్ స్టార్ మహేష్ బాబు డబ్బింగ్ చెప్పడంతో సినిమాపై అంచనాలు పెరిగిపోయాయి. ఈ హాలీవుడ్ మూవీ ప్రపంచవ్యాప్తంగా డిసెంబరు 20న థియేటర్లలోకి వస్తోంది. దీంతో మహేష్ ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.ఈ నేపథ్యంలో ముఫాసా రిలీజ్?కి ముందు మహేష్ బాబు ఇంట్రెస్టింగ్ ట్వీట్ చేశారు. "ముఫాసాకు డబ్బింగ్ చెప్పడం ఒక అద్భుతమైన అనుభవం. నేను ఎప్పుడూ నా హృదయానికి దగ్గరగా ఉంటాను. ముఫాసా: ది లయన్ కింగ్ కోసం నేను అనుభవించిన ఆనందాన్ని మీరు కూడా అనుభవిస్తారని ఆశిస్తున్నాను" అంటూ మహేష్ చేసిన ట్వీట్ ఫ్యాన్స్ ను




ఆకర్షిస్తోంది.ఇటీవలే మహేష్ బాబు కుమార్తె సితార ఇంస్టాగ్రామ్ లో ఓ వీడియో పోస్ట్ చేసింది. అందులో మాట్లాడుతూ.. 'ముఫాసా పాత్రకి నాన్న డబ్బింగ్ చెప్పడం చాలా థ్రిల్లింగ్‌గా.. గర్వంగా ఉందని తెలిపింది. ముఫాసా ఒక ఐకానిక్ క్యారెక్టర్ కాబట్టి.. అందుకు నాన్న వాయిస్ ఇవ్వడం చాలా హ్యాపీగా అనిపించిందని సితార తెలిపింది. ఇక ఇప్పుడు మహేష్ బాబు తన తెలుగు డబ్బింగ్ పై ట్వీట్ చేయడంతో మరింత హైప్ ఇస్తోంది.ఇకపోతే.. 'ది లయన్ కింగ్' సినిమాకు ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది అభిమానులు ఉన్నారు. ఇప్పుడీ సినిమాకు ప్రీక్వెల్‌గా వస్తున్నదే 'ముఫాసా: ది లయన్ కింగ్'. అకాడమీ అవార్డ్ విజేత బేరీ జెంకిన్స్ దీనికి దర్శకుడు.



# వేసవిలో జాక్

కబురు సినిమా డిసెంబర్ 19..
సిద్ధు జొన్నలగడ్డ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'జాక్' వేసవి సందర్భంగా ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ విషయాన్ని చిత్రబృందం బుధవారం అధికారికంగా ప్రకటించింది. 'బొమ్మరిల్లు' భాస్కర్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. కొంచెం క్రాక్.. అనేది ఉపశీర్షిక. సిద్ధు సరసన వైష్ణవి చైతన్య నటిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర పతాకంపై బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్ నిర్మిస్తున్నారు. వేసవి సందర్భంగా విడుదల కానున్న ఈ సినిమా చిత్రీకరణ త్వరలోనే పూర్తి కానుందని సినీ వర్గాలు తెలిపాయి. ఈ చిత్రానికి సంగీతం: అచ్చు రాజమణి.

# చికిత్స కోసం యూఎస్ వెళ్లిన శివరాజ్‌కుమార్



కబురు సినిమా డిసెంబర్ 19..
కన్నడ నటుడు శివ రాజ్‌కుమార్ గత కొంతకాలంగా అనారోగ్యంతో ఇబ్బందిపడుతున్న విషయం తెలిసిందే. చికిత్స నిమిత్తం బుధవారం రాత్రి ఆయన అమెరికా వెళ్లారు. అక్కడ ఒక ప్రముఖ ఆస్పత్రిలో డిసెంబర్ 24న ఆయనకు సర్జరీ జరగనున్నట్లు తెలుస్తోంది. ఈమేరకు ఎయిర్‌పోర్ట్ వద్ద మీడియాతో మాట్లాడారు. తాను క్షేమంగానే ఉన్నానని.. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. "తోటి నటీనటులు, అభిమానుల నుంచి ప్రేమాభిమానం, ఆశీస్సులు పొందుతున్నందుకు ఆనందంగా ఉంది. నా ఆరోగ్యం విషయంలో సంయమనం పాటించిన మీడియాకు ధన్యవాదాలు. అంతా మంచిగానే జరుగుతుంది. సర్జరీ నిమిత్తం ఇంటిని వదిలి వెళ్తున్నప్పుడు ఎవరికైనా కాస్త ఆందోళనగా ఉంటుంది. సాధారణంగా నేను చాలా ధైర్యంగా ఉంటా. కానీ, ఇంటినుంచి వస్తోన్న సమయంలో నా కుటుంబసభ్యులు, అభిమానులను చూసినప్పుడు కాస్త ఎమోషనల్‌గా అనిపించింది. చికిత్స పూర్తయిన తర్వాత 'యూఐ', 'మ్యాక్స్' సినిమాలు చూస్తా" అని శివ రాజ్‌కుమార్ తెలిపారు.ట్రీట్‌మెంట్ తర్వాత ఆయన నాలుగు వారాలపాటు అక్కడే ఉండనున్నారని సమాచారం. అమెరికా వెళ్లడానికి ముందు శివ రాజ్‌కుమార్ నివాసంలో పూజా కార్యక్రమం జరిగింది. పలువురు సెలబ్రిటీలు శివన్న ఇంటికి వెళ్లి ఆయనను కలిసి ధైర్యం చెప్పారు.తన గత చిత్రం 'భైరతి రంగల్' ప్రమోషన్‌లో భాగంగా శివ రాజ్‌కుమార్ తొలిసారి తన ఆరోగ్య సమస్య గురించి మాట్లాడారు. "నా ఆరోగ్య సమస్య గురించి తెలిసి తొలిసారి భయపడ్డా. అభిమానులు, ప్రజలు కలవరపడటం నాకు ఇష్టం లేదు. దాన్ని ధైర్యంగా ఎదుర్కొనేలా ఆత్మవిశ్వాసాన్ని పొందా. ఇప్పుడంతా బాగానే ఉంది. నేను కూడా మనిషినే కదా. నాకు సమస్యలు వస్తుంటాయి. నాకు వచ్చిన అనారోగ్యానికి సంబంధించి ప్రస్తుతం చికిత్స తీసుకుంటున్నాను" అని శివ రాజ్‌కుమార్ చెప్పారు. 'ఉత్తరకాండ', '45', 'భైరవుడు', రామ్‌చరణ్–బుచ్చిబాబుల చిత్రాల్లో ఆయన నటిస్తున్నారు. అమెరికా నుంచి వచ్చిన తర్వాత కొంతకాలం రెస్ట్ తీసుకుని ఆయన తిరిగి సెట్స్‌లోకి అడుగుపెట్టనున్నారు.

# డేటింగ్ రూమర్స్‌పై స్పందించిన విజయ్ దేవరకొండ



కబురు సినిమా డిసెంబర్ 19..
నటుడు విజయ్ దేవరకొండ రిలేషన్‌లో ఉన్నారంటూ ఎంతోకాలం నుంచి వార్తలు వస్తున్నాయి. ఆయా కథనాలపై ఆయన కూడా స్పందించారు. తాజాగా ఓ ఆంగ్ల పత్రికకు ఇంటర్వ్యూ ఇచ్చిన విజయ్ డేటింగ్ రూమర్స్ గురించి మాట్లాడారు. సమయం వచ్చినప్పుడు తప్పకుండా తాను అన్ని విషయాలు బయటకు చెబుతానని అన్నారు."నేను సిద్ధంగా ఉన్నప్పుడు దాని గురించి మాట్లాడతా. ప్రపంచం తెలుసుకోవాలి, అందరితో పంచుకోవాలని అనుకున్నప్పుడు తప్పకుండా ఆ విషయాన్ని బయటపెడతా. దానికంటూ ఒక ప్రత్యేక కారణం, సమయం ఉండాలి. కాబట్టి, అలాంటిరోజున సంతోషంగా నా వ్యక్తిగత జీవితం గురించి అందరితో పంచుకుంటా. పబ్లిక్ ఫిగర్‌గా ఉన్నప్పుడు నా వ్యక్తిగత జీవితం గురించి తెలుసుకోవాలని అందరూ ఆసక్తి చూపిస్తుంటారు. అదీ.. వృత్తిలో భాగంగానే భావిస్తా. దానినుంచి ఎలాంటి ఒత్తిడి తీసుకోను. వార్తలను కేవలం వార్తలుగానే చూస్తా. ఒకే ఒక్కసారి అలాంటి వార్తలపై స్పందించా" అని విజయ్ దేవరకొండ తెలిపారు. అనంతరం ఆయన ప్రేమ గురించి మాట్లాడుతూ.. "అపరిమితమైన ప్రేమ అనేది ఉందో, లేదో నాకు తెలియదు. ఒకవేళ అదే ఉంటే.. దానితోపాటే బాధ కూడా ఉంటుంది. మీరు.. ఎవరైనా ఒక వ్యక్తిని అమితంగా ప్రేమిస్తే బాధను కూడా మోయాల్సి ఉంటుంది" అని తెలిపారు.విజయ్ దేవరకొండ ప్రేమ, పెళ్లి గురించి ఇప్పటికే పలు సందర్భాల్లో వార్తలు వచ్చాయి. ఈ ఏడాది ఆరంభంలో ఆయన పెళ్లి గురించి పలు వార్తలు సోషల్‌మీడియాలో చక్కర్లు కొట్టాయి. ఈ వార్తల గురించి ఆయన అప్పట్లో స్పందించారు. అందులో నిజం లేదని అన్నారు. ప్రతి ఏడాది తనకు పెళ్లి అవుతుందనే వార్తలు సాధారణం అయిపోయాయని అన్నారు. ఏడాది కొకసారి తనకు పెళ్లి చేసేస్తున్నారని ఆయా కథనాలపై అసహనం వ్యక్తం చేశారు.'ఫ్యామిలీ స్టార్'తో ఈ ఏడాది ప్రేక్షకులను అలరించారు విజయ్ దేవరకొండ. ఎన్నో అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మిశ్రమ స్పందనలకే పరిమితమైంది. ఆ తర్వాత ఆయన 'కల్కి 2898 ఏడీ'లో అర్జునుడిగా అతిథి పాత్రలో కనిపించారు. ప్రస్తుతం ఆయన 'VD12' కోసం వర్క్ చేస్తున్నారు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఇది తెరకెక్కుతోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నాగవంశీ దీనిని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఇది చిత్రీకరణ దశలో ఉంది.

Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kabureveningdaily9106@gmail.com